RNI NO. TEL:T/TG/2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు   తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..
మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954

పబ్లిషర్: హైదరాబాద్ | సంపుటి: 01 | సంచిక: 202 | శుక్రవారం, 28 మార్చి, 2025 | పేజీలు: 05 | వెల: 5 రూ/-

# నేను కక్షసాధింపు చర్యలకు పాల్పడలేదు

- నేను కక్ష్య సాదింపు దిగితే... కేసీఆర్ కుటుంబం జైలులో ఉండేది
- నన్ను జైల్లో పెట్టి హింసించినా.. రాజకీయ కక్ష సాధింపులకు పాల్పడలేదు: సీఎం రేవంత్
- 500 ఫైన్ వేసే డ్రోన్ కేసులో నన్ను చర్లపల్లి జైలులో వేశారు.
- నక్సలైట్లు, దేశ ద్రోహులు ఉండే డిటెన్షన్ సెల్‌లో నన్ను వేశారు
- నేను పడుకోకుండా రాత్రి కూడా లైట్లు వేసే వారు.
- 16 రోజులు నిద్రపోకుండా చేశారు
- నా బిడ్డ లగ్గానికి రాకుండా ఢిల్లీ నుంచి అడ్వకేట్లను తీసుకొచ్చారు.
- జైలు నుంచి ఫంక్షన్ హాల్‌కు వచ్చి...మళ్ళీ జైలుకు పోయా.
- నేను ప్రమాణ స్వీకారం చేసిన రోజే... కేసీఆర్ కుటుంబంలో ఏం జరగాలో అది జరిగింది.



హైదరాబాద్

కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపులకు పాల్పడుతోందన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు వ్యాఖ్యలకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల చివరి రోజు.. గురువారం మధ్యాహ్నం సెషన్‌లో తొలుత కేటీఆర్ ప్రసంగించగా.. ఆ ఆరోపణలపై సీఎం రేవంత్ స్పందించారు. రాజకీయ కక్ష సాధింపు ఎవరిది? మీదా? నాదా?.. ఎవరైనా అనుమతి లేకుండా డ్రోన్ ఎగరేస్తే రూ.500 ఫైన్ విధిస్తారు. కానీ, డ్రోన్ ఎగరేశానని బీఆర్ఎస్ హయాంలో నాపై కేసు పెట్టారు. అధికారం అడ్డుపెట్టుకుని ఎంపీగా ఉన్న నన్ను చర్లపల్లి జైల్లో పంపారు. నన్ను జైల్లో ఉంచి చిత్రహింసలకు గురి చేశారు. నక్సలైట్లు, దేశ ద్రోహులు ఉండె డిటెన్షన్ సెల్‌లో పార్లమెంట్ సభ్యుడినైన నన్ను వేశారు. నేను పడుకోకుండా రాత్రిళ్లు లైట్లు వేశారు. జైల్లో 16 రోజులు నిద్రలేని రాత్రులు గడిపా. .. చర్లపల్లి జైలు నుంచి నా బిడ్డ లగ్నపత్రిక రాసుకోవడానికి వెళ్లకుండా అడ్డుకున్నారు. నా బిడ్డ లగ్గానికి రాకుండా ఢిల్లీ నుంచి అడ్వకేట్‌లను



## తెలంగాణ రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయింది

- అప్పులు తీర్చేందుకు తెలంగాణ ప్రభుత్వం మళ్లీ అప్పులు చేయాల్సిన పరిస్థితి
- ప్రభుత్వం పరిస్థితి అప్పుల అప్పారావు, రొటేషన్ చక్రవర్తిలా ఉంది
- అప్పుల పరిస్థితికి మొదటి ముద్దాయి బీఆర్ఎస్, రెండో ముద్దాయి కాంగ్రెస్
- బీజేపీ శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి

హైదరాబాద్

అప్పులు తీర్చేందుకు మళ్లీ అప్పులు చేయాల్సిన పరిస్థితిలో తెలంగాణ ప్రభుత్వం ఉందని బీజేపీ శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయిందని విమర్శించారు. అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం పరిస్థితి అప్పుల అప్పారావు, -

## ఒకరు సహాయ మంత్రి.. ఇంకొకరు నిస్సహాయ మంత్రి



- అసెంబ్లీలో కేటీఆర్ సెటైర్లు
- పురావస్తు శాఖ చరిత్రను తవ్వినట్లు.. గత ప్రభుత్వం, గత ప్రభుత్వము అని తవ్వుతూనే ఉంది
- కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి అన్యాయం జరుగుతుంటే కేంద్రాన్ని ఒక్క మాట కూడా అనడం లేదు
- 'కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అభివృద్ధి వేగంగా జరిగింది
- బీఆర్ఎస్ హయాంలో తెలంగాణ అన్నీ రంగాల్లో అభివృద్ధిని సాధించింది

హైదరాబాద్

మాకు పార్లమెంట్ ఎన్నికల్లో గుండు సున్నా వచ్చింది నిజమే. కానీ కేంద్రం బడ్జెట్‌లో తెలంగాణకు వచ్చింది గుండు సున్నానే. పురావస్తు శాఖ చరిత్రను తవ్వినట్లు.. గత ప్రభుత్వం, గత ప్రభుత్వము అని తవ్వుతూనే ఉంది. మరి కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి అన్యాయం జరుగుతుంటే కేంద్రాన్ని ఒక్క మాట కూడా అనడం లేదని మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. తెలంగాణ అసెంబ్లీలో కేటీఆర్ మాట్లాడారు. 'కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అభివృద్ధి వేగంగా జరిగింది. బీఆర్ఎస్ హయాంలో తెలంగాణ అన్నీ రంగాల్లో అభివృద్ధిని సాధించింది. కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి రాష్ట్రం పేరు ఎక్కడా



## భారత సాయాన్ని గుర్తుచేసిన మోదీ..

- బంగ్లా తాత్కాలిక అధినేతకు ప్రధాని మోదీ లేఖ..
- యూనస్ మహమ్మద్ బంగ్లాదేశ్ లో అధికారం చేపట్టిన నాటి నుంచి ఆ దేశంలో హిందువులపై హింస
- ఆగస్టు 2024 నుంచి ఫిబ్రవరి 2025 మధ్య బంగ్లాదేశ్‌లో మైనారిటీలుగా ఉన్న హిందువులపై 2,374 కి పైగా హింసాత్మక దాడులు
- మన ద్వైపాక్షిక భాగస్వామ్యానికి పునాది వేసిన మన ఉమ్మడి చరిత్ర, త్యాగాలకు ఈ రోజు నిదర్శనంగా నిలుస్తుంది
- బంగ్లాదేశ్ విముక్తి యుద్ధం స్ఫూర్తి మన సంబంధానికి మార్గదర్శక కాంతిలా కొనసాగుతోంది

## భూముల వేలాన్ని ఆపేయాలి

- భవిష్యత్ తరాల అవసరాల కోసం భూముల వేలాన్ని ఆపేయాలి
- సీఎం రేవంత్ రెడ్డికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి లేఖ..
- పర్యావరణానికి ఉపయోగపడే భూములను ప్రభుత్వ నిర్వహణ, అప్పుల కోసమో వేలం వేయొద్దు
- పర్యావరణాన్ని రక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది
- 'మనం బ్రతకడానికి, మన సోకులకు ప్రభుత్వ భూములు అమ్మొద్దు
- అందుకోసం ఈ 400 ఎకరాల స్థలం ఉపయోగపడుతుంది



ఢిల్లీ

తెలంగాణలో రాజకీయం మరోసారి ఆసక్తికరంగా మారింది. సీఎం రేవంత్ రెడ్డికి కేంద్ర గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి తాజాగా లేఖ రాశారు. ఈ లేఖలో ప్రభుత్వ భూముల అమ్మకం గురించి ముఖ్యంగా ప్రస్తావించారు. రంగారెడ్డి జిల్లాలోని 400 ఎకరాల ప్రభుత్వ భూముల వేలం ప్రక్రియను వెంటనే నిలిపేయాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో గతంలో రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను కిషన్‌రెడ్డి ప్రస్తావించారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి లేఖలో.. 'ఆర్థిక వనరుల సమీకరణ పేరిట రంగారెడ్డి



## వరల్డ్ నెంబర్ వన్ కుబేరుడిగా మళ్లీ ఎలాన్ మస్క్

- ఎలాన్ మస్క్ నికర సంపద విలువ రూ.35 లక్షల కోట్లు
- టెస్లా షేర్ల పెరుగుదలే ప్రధాన కారణం
- ట్రంప్ మళ్లీ పగ్గాలు చేపట్టాక అమెరికన్ బిలియనీర్ల సంపద వృద్ధి
- మస్క్ నికర విలువ 82% పెరిగి మొత్తం సంపద 420 బిలియన్ డాలర్లకు చేరుకుందని ఒక నివేదిక

# కేసుల ఉచ్చులో మాజీలు

- బీఆర్ఎస్‌లో ఎవరినీ కదిలించినా ఇవే మాటలు
- పార్టీ అగ్రనాయకులైన కేసీఆర్, కేటీఆర్ అరెస్టు తప్పదని కాంగ్రెస్ నేతలతో పాటు ప్రభుత్వంలోని పెద్దలు తరచూ ప్రకటనలు
- ఇప్పటికే ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఎమ్మెల్సీ కవిత జైలు జీవితాన్ని గడిపి బెయిల్ పై బయటికి వచ్చారు
- ఆ పార్టీకి, ఆ కుటుంబానికి ఎంతో దగ్గరగా ఉన్న నిజామాబాద్ జిల్లాకు చెందిన మాజీ ఎమ్మెల్యేల అరెస్టు, ఆస్తుల జప్తుపై ఇప్పుడు జోరుగా ప్రచారం జరుగుతోంది.



హైదరాబాద్

కేసులు.. బెయిల్‌లు.. కోర్టులు.. పిటీషన్లు.. ఇప్పుడు బీఆర్ఎస్ లో ఎవరినీ కదిలించినా ఇవే మాటలు. పార్టీ అగ్రనాయకులైన కేసీఆర్, కేటీఆర్ అరెస్టు తప్పదని కాంగ్రెస్ నేతలతో పాటు ప్రభుత్వంలోని పెద్దలు తరచూ ప్రకటనలు చేస్తున్నారు. ఇప్పటికే ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఎమ్మెల్సీ కవిత జైలు జీవితాన్ని గడిపి బెయిల్ పై బయటికి వచ్చారు. ఆ పార్టీకి, ఆ కుటుంబానికి ఎంతో దగ్గరగా ఉన్న నిజామాబాద్ జిల్లాకు చెందిన మాజీ ఎమ్మెల్యేల అరెస్టు, ఆస్తుల జప్తుపై ఇప్పుడు జోరుగా ప్రచారం జరుగుతోంది.సీఎంఆర్ ధాన్యాన్ని దారి మళ్లించి పెద్ద ఎత్తున అవకతవకలకు పాల్పడినట్లు బోధన్ బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే షకీల్‌పై రెవెన్యూ రికవరీ యాక్టు నమోదు అయింది. నేడో రేపో ఆయన ఆస్తులను అటాచ్ చేసుకునే అవకాశం ఉందట. ఇప్పటికే షకీల్ పరారీలో ఉన్నారు. సీఎంఆర్ ధాన్యం పక్కదారి పట్టించారని -



## రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ త్వరలోనే మరణిస్తాడు

- ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొదిమిర్ జెలెన్స్కీ సంచలన వ్యాఖ్యలు
- ఆయన మరణంతో రష్యా- ఉక్రెయిన్ యుద్ధం కూడా ముగుస్తుంది
- పుతిన్ తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారంటూ గతకొంత కాలంగా ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే.
- యుద్ధం ఆపేందుకు రష్యాపై ఒత్తిడి తీసుకురావాలని ప్రపంచ దేశాలకు విజ్ఞప్తి

# సంపాదకీయం

## నాలుగు చక్రాల బుల్డోజర్ న్యాయం

దేశంలోని కొన్ని రాష్ట్రాల్లో ఇప్పుడు బుల్డోజర్ న్యాయం నాలుగు చక్రాలపై విచ్చలవిడిగా నడుస్తోంది. దీనికి బ్రేకులు లేవు. న్యాయస్థానాలు ఇచ్చిన ఆదేశాలు అందేలోగా ఈ బుల్డోజర్ అంతా నేలమట్టం చేసి ఎంచక్కా వెళ్లిపోతుంది. దీని చక్రాల కింద శిథిలమైన నివాసాల పునాదులు ఎందరినో నిరాశ్రయులను చేస్తున్నాయి. బిజెపి పాలిత రాష్ట్రాల్లోనే ఇలాంటి దారుణ సంఘటనలు జరగడం విశేషం. మహారాష్ట్రలో గత వారం రోజుల్లో కొన్ని వర్గాల మధ్య చెలరేగిన సంఘర్షణలు నిందితుల ఇళ్లను బుల్డోజర్లతో కూల్చివేయడానికి దారితీశాయి. కోర్టునుంచి స్టే వచ్చేలోగా కొన్ని గంటల్లోనే ఇళ్లు నేలమట్టం కావడం చర్చనీయాంశం అవుతోంది. కమలనాథుల ఏలుబడిలో కోర్టు ఉత్తర్వులకు కూడా విలువ లేకుండా పోయిందా? అన్న ప్రశ్న తలెత్తక మానదు. మహారాష్ట్రలోని శంభాజీనగర్‌లో 18వ శతాబ్దానికి చెందిన మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు సమాధిని తొలగించాలని ఒక వర్గనుంచి డిమాండ్లు ఎక్కువ కావడం, దానిని మరోవర్గం వ్యతిరేకించడం, ఈలోగా మతపరమైన వస్తువులు దహనం చేసినట్టు కొంతమంది సామాజిక మాధ్యమాల ద్వారా వదంతులు వ్యాప్తి చేయడం తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసింది. మైనారిటీ డెమోక్రాటిక్ పార్టీ నాయకుడు ఫరీమ్ ఖాన్, మరో నిందితుడు యూసఫ్ షేక్ ఈ వదంతులు వ్యాప్తి చేశారని పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. అంతేకాదు వారి నిర్మాణాలను కూల్చివేయడానికి సిద్ధమయ్యారు. దీంతో వీరు ముంబై హైకోర్టును ఆశ్రయించగా కోర్టునుంచి స్టే ఉత్తర్వులు వచ్చేలోపుగానే ఫరీమ్ ఖాన్ ఇళ్ల నిర్మాణాలన్నీ బుల్డోజర్‌తో కూల్చివేశారు. మరో నిందితుడు యూసఫ్ షేక్ ఇళ్లనిర్మాణం మాత్రం కోర్టు ఆదేశాలతో కూల్చకుండా అధికారులు ఆపేశారు. దీనిపై కోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇళ్ల యజమానులను విచారించకుండా ఏకపక్ష నిర్ణయం తీసుకోవడాన్ని తప్పుపట్టింది. కూల్చివేతలు చట్టవిరుద్ధంగా జరిగినట్టు నిరూపణ అయితే జరిగిన నష్టపరిహారం అధికారులు చెల్లించవలసి వస్తుందని హెచ్చరించింది. ఇదే విధంగా మహారాష్ట్ర డిప్యూటీ సిఎం ఏక్‌నాథ్ షిండేను ద్రోహి అని ప్రముఖ స్టాండప్ కమెడియన్ కునాల్ కామ్రా వ్యాఖ్యానించడంతో ఆయన ప్రదర్శన ఇచ్చిన హాబిటాట్ క్లబ్ నిర్మాణాన్ని బృహన్ ముంబై కార్పొరేషన్ కూల్చివేసింది. దీన్ని బట్టి పాలకవర్గాలను తీవ్రంగా వ్యతిరేకించే వారి ఇళ్లు బుల్డోజర్లతో నేలమట్టం కాకతప్పదు అన్న ఒక హెచ్చరిక ప్రజలకు అందుతోంది. ఉత్తరప్రదేశ్‌లో యోగి ఆదిత్యనాథ్ నేతృత్వం లోని ప్రభుత్వం మొదలు పెట్టిన ఈ బుల్డోజర్ న్యాయం ఉత్తరప్రదేశ్‌ను దాటి మధ్యప్రదేశ్‌లోకి తరువాత మహారాష్ట్ర వంటి కమలనాథుల పాలిత రాష్ట్రాల్లోకి కార్చిచ్చులా వ్యాపిస్తోంది. అక్రమ నిర్మాణాలు కావచ్చు లేదా నిందితులు నేరస్థులు కావచ్చు.. అన్నిటికీ బుల్డోజర్ తీర్పు చెప్పడం మన ప్రజాస్వామ్య దేశం లో ఎంతవరకు న్యాయం? 2022లో సుప్రీం కోర్టు ఆదేశాలను కూడా పట్టించుకోకుండా ఢిల్లీ జహంగీర్‌పురిలో ఉత్తర ఢిల్లీ నగరపాలక సంస్థ బుల్డోజర్లతో ఇళ్లను కూల్చివేయడం సంచలనం కలిగించింది. ముస్లింలపై విద్వేషకాండే ఈ కూల్చివేతలకు కారణం. లౌజిహాద్, హిజాబ్ వ్యతిరేకత వంటి కుట్రలు, కుయుక్తుల తర్వాత అల్లర్లలో పాల్గొన్నారన్న సాకు చూపించి ముస్లింల నివాసాలను నేలమట్టం చేసేశారు. మధ్యప్రదేశ్‌లో కూడా ఇలాంటి సంఘటనలు దారుణంగా జరిగాయి. ఏదైనా అవాంఛనీయ సంఘటన జరిగితే దాని వెనుక ఉన్న కారణాలేమిటో, ఎవరి ప్రమేయం ఉందో లోతుగా దర్యాప్తు చేసి నిజాల నిగ్గుతేల్చడం, ఆ తరువాత న్యాయస్థానాలు ఇచ్చే తీర్పులను శిరసావహించడం పాలకవర్గాల ప్రథమ కర్తవ్యం. కానీ ఎలాంటి విచారణ లేకుండా కేవలం మతోన్మాదంతో ఆటవిక న్యాయం అనుసరించడం నాగరికుల లక్షణం కాదు. దేశంలో మత సామరస్యాన్ని కాపాడాలనీ, విద్వేషాలను రగిలించకూడదనీ, లౌకికవాదం ముఖ్యమని రాజ్యాంగం చెబుతోంది. కానీ కొంతమంది పాలకులకు ఇది తలకెక్కడం లేదు. తమను ఎవరు విమర్శించినా, పాలనలోని లోపాలను ఎత్తిచూపినా తట్టుకోలేకపోతున్నారు. జవహర్‌లాల్ నెహ్రూ ప్రధానిగా ఉన్నప్పుడు తన లోపాలను ఎత్తిచూపే ఆర్‌కె లక్ష్మణ్ కార్టూన్ ఏదైనా ఒకరోజు రాకపోతే ఫోన్ చేసి అడిగేవారట. ఆ కార్టూన్ ద్వారా తమ పాలనలోని లోపాలను సరిదిద్దుకునే వారట. లోపాలను అంగీకరించడం, హాస్యాన్ని, ఆనందంగా ఆస్వాదించడం, వ్యంగ్య వ్యాఖ్యల్లోని భావాలను అర్థం చేసుకోవడం తదితర ఉదాత్త లక్షణాల నాయకులు ఇప్పుడు కనిపిస్తారా? స్టాండప్ కమెడియన్ కునాల్ కామ్రా హాస్య ప్రదర్శనలో మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండేను గద్దార్ (ద్రోహి) అని వ్యాఖ్యానించడం ఇప్పుడు పెద్ద రాద్ధాంతంగా తయారైంది. ఆ సెటైర్ అర్థమైంది కానీ దేనికైనా పరిమితి ఉండాలని షిండే వ్యాఖ్యానించారు. ఇది షిండే వ్యాఖ్య వరకు పరిమితం కాలేదు. ఆయన కార్యకర్తలు విధ్వంసం సృష్టించారు. దీన్ని బట్టి మనకు అర్థమైనదేంటంటే పాలకుల ఒంటిమీద ఈగ కూడా వాలకూడదు. అలా జరిగితే విధ్వంసం తప్పదు. పైగా ఈ విధ్వంసాన్ని సమర్థించే నాయకులే ఎక్కువగా ఉండడం మరీ చోద్యం.

బిజెపి ఎంపి, బాలీవుడ్ నటి కంగనా రనౌత్ కునాల్ కామ్రా వేదికను కూల్చడం సరైన చర్యే అని కితాబు ఇచ్చారు. కేవలం రెండు నిమిషాల ఫేమ్ కోసం ఇలాంటి వ్యాఖ్యలు చేయాలా అని విమర్శించారు. గతంలో కంగనా రనౌత్ మూవీ మాఫియా కంటే పోలీస్‌లంటేనే భయంగా ఉందని వ్యాఖ్యానించడం, దానికి ఆమె కార్యాలయంలోని కొంతభాగం కూల్చివేతకు గురికావడం తెలిసిందే.

# మెట్రో నగరాల్లో పెరుగుతున్న "సహజీవన పిజీ కల్చర్"



డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

ఢిల్లీ, ముంబాయి, బెంగళూరు, చెన్నై, హైదరాబాదు లాంటి మెట్రో నగరాల్లో ఇప్పటికే "సహజీవన సంసారాలు(లివిన్ రిలేషన్‌షిప్)", "డేటింగ్ కల్చర్స్", "సిచువేషన్‌షిప్ రిలేషన్స్" లాంటి పాశ్చాత్య పోకడలు పెరిగిపోవడం చూసన్తా నిన్నటి తరం ఆశ్చర్యపడితున్నది, తమ అభ్యంతరాలను వ్యక్తం చేస్తున్నది. మహానగరాల్లో విద్యార్థినీవిద్యార్థులు, ఉద్యోగాలు చేస్తున్న యువత జనాభా దినదినం పెరగడం జరుగుతోంది. డిజిటల్ యుగపు యువత జీవనశైలిపై పాశ్చాత్య దేశాల ప్రభావం క్రమంగా పెరుగుతున్న వేళ నేడు మెట్రో నగరాల్లో మరో అంకానికి తెరలేస్తున్నది. దీనినే ఆధునిక పరిభాషలో "కో-లివింగ్ పిజీ (పేయింగ్ గెస్ట్) కల్చర్" అని పిలుస్తున్నాం. మహానగరాల్లో స్టూడెంట్స్, యువ ఉద్యోగుల సంఖ్య విపరీతంగా పెరిగి పోవడంతో గృహ వనరులు, హాస్టల్ వసతులు తగ్గుతూ, మరో సంస్కృతికి తెర లేస్తున్నది. యువత అభిరుచులకు అనుగుణంగా "సహజీవన పేయింగ్ గెస్ట్ (లేదా నగదు చెల్లించే అతిథి)" లేదా "కో-లివింగ్ పిజీ రూమ్"లు నేడు పుట్టుకురావడం చూస్తున్నాం.

సహజీవన పిజీ గదుల సదుపాయం:

మహానగరాల్లో చదువుతున్న లేదా ఉద్యోగాలు చేస్తున్న 20 నుంచి 30 ఏండ్ల వయస్సు కలిగిన యువతీయువకులు పూర్తి స్వేచ్ఛను, తమ అభిరుచులకు అనుగుణంగా జీవితాలను గడపడం లాంటి విషయాలు పరిగణనలోకి తీసుకుని మహానగర భవన యాజమాన్యాలు లేదా వ్యాపారవేత్తలు లేదా ఔత్సాహికులు సహజీవన పిజీ గదులను నడపడం, వాటికి క్రమంగా ఆదరణ పెరగడం జరుగుతున్నది. ఒక్కొక్కరికీ తమకు ఇష్టమైన వారితో ఒకే రూంలో కొన్ని నెలలు లేదా ఏండ్లు తమ జీవితాలను గడపడం నేటి కల్చర్ అయిపోయింది. ఇలాంటి సహజీవన పిజీ అకామడేషన్ లాంటి విలాసవంతమైన సదుపాయాలతో గృహ వసతులు అందుబాటులోకి రావడం, వీటికి యువత నెలకు ?20,000 నుంచి ?45,000 వరకు కిరాయి చెల్లించడం జరుగుతున్నది.

వల్గర్‌గా మారుతున్న కో-లివింగ్ పిజీ కల్చర్:

మంచి సదుపాయాలు కలిగిన ఒకే రూంలో ఇద్దరు యువకులు లేదా ఇద్దరు యువతులు లేదా వివాహం కాని ఒక యువకుడు ఒక యువతి ఒకే గదిలో సహజీవన పిజీ సౌకర్యాలను పొందడం చూస్తున్నాం. ఇలాంటి కో-లివింగ్ పిజీ గదుల్లో అసాంఘీక కార్యకలాపాలకు కూడా ఆస్కారం ఉండడం, కొన్ని సందర్భాల్లో పోలీసుల దీవెనలు కూడా అందడం, మరి కొన్ని సందర్భాల్లో అవసరమైన యువకులకు "అమ్మాయిలను ఏర్పాటు చేయడం (అరేంజ్ ఏ గర్ల్)" లాంటి వసతులు కూడా ఇలాంటి గదుల్లో జరుగుతున్నానే వార్తలు వింటున్నాం. సహజీవన పిజీ గదుల్లో ఉచిత వైఫై, టివీ, వాషింగ్ మెషీన్, ఫ్రిజ్ లాంటి అన్ని సౌకర్యాలను కల్పిస్తూ అధిక మొత్తంలో డబ్బు లాగడం జరుగుతోంది. కరోనా కాలం నుంచి పెరిగిన ఇలాంటి సంస్కృతులతో తల్లిదండ్రులకు దూరంగా యువత విచ్చలవిడిగా, అపరిమిత స్వేచ్ఛతో పెళ్లి ముందే ఆడ మగ కలిసి ఒకే గదిని పంచుకోవడం, అన్ని రకాల అనుభవాలను పొందడం సాధారణంగానే జరుగుతోంది.

కో-లివింగ్ పిజీ కల్చర్ ద్వారా ఎక్కువ కాలం పాటు యువత ఒకే గదిలో సహజీవనం చేస్తూ తమ తమ పనులను చేసుకుంటూ, హద్దులు లేని పూర్తి స్వేచ్ఛను అనుభవిస్తున్నారు. నేటి యువత పెళ్లికి ముందే అన్ని అనుభవాలను రుచి చూడడానికి పరుగులు పెడుతూ భారతీయ సంస్కృతి, సంస్కారం, శీలం లాంటి పదాలను పరిహాసం చేయడం ఆక్షేపణీయం. ఇలాంటి విపరీత ధోరణి పెరగడంతో రానున్న రోజుల్లో యువత మరే విచిత్ర ప్రపంచంలోకి అడుగుపట్టనున్నారో అంటూ నిన్నటి తరం పెద్దలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# జర్నలిస్టులకు మార్గదర్శి కేశవ పిళ్ళై


దీవాన్ బహదూర్ పట్టు కేశవ పిళ్ళై (అక్టోబరు 8, 1860 – మార్చి 28, 1933) భారతీయ పాత్రికేయుడు, రాజకీయవేత్త, స్వాతంత్ర్య సమర యోధుడు. పట్టు కేశవపిళ్లే తమిళనాడు లోని ఉత్తర ఆర్కాటు జిల్లాలో వేంకటాచలం, సుబ్బమ్మ దంపతులకు 1860, అక్టోబరు 8వ తేదీన జన్మించాడు. మద్రాసులో ఇతని విద్యాభ్యాసం జరిగింది. ఆయన హిందూ పత్రికలో విలేఖరిగా తన వృత్తిని ఆరంభించాడు. అనంతపురం జిల్లా, గుత్తిలో కరెస్పాండెంటుగా ఆయన 1883లో తన 22వ యేట నియమించ బడ్డాడు. గుత్తిలో స్థిరపడటం వలన పట్టు కేశవపిళ్లెను ప్రజలు "గుత్తి కేశవపిళ్లై"గా పిలువ సాగారు. 1893, అక్టోబర్ 4వ తేదీన బ్రిటిష్ సైనికుల అత్యాచారం నుండి యిద్దరు హిందూ మహిళలను రక్షించే క్రమంలో, గుత్తిలోని రైలుగేటు కీపర్ గూళిపాలెం హంపన్న ప్రాణాలొడ్డాడు. ఈ సంఘటనలో బ్రిటిష్ సైనికులు హంపన్నను కాల్చి చంపారు. ఈ సంఘటన గురించి గుత్తి కేశవపిళ్లే హిందూ పత్రికకు వార్త పంపగా అది ప్రముఖంగా ప్రచురింప బడింది. ఈ వృత్తాంత మంతా హిందూ పత్రికలో రావడంతో ఇంగ్లీషు వారు ఆంగ్లేయులకు ఏర్పరిచిన ప్రత్యేకమైన ప్రతిపత్తులతో కూడిన కోర్టులో విచారణ జరిపించారు. అప్పట్లో కేశవపిళ్లే గుత్తిలో సెకెండ్ గ్రేడ్ ప్లీడర్‌గా ప్రాక్టీసు చేసేవాడు. ఈ సంఘటన గురించి బ్రిటిష్ సైనికులకు వ్యతిరేకంగా వాదించాడు. అక్కడ ఉన్న జ్యూరీ వారిలో అధికభాగం ఆంగ్లేయులు, మిగిలిన కొందరు వారిపై జీవనము ఆధారపడిన దుబాసీలు. కోర్టులో ఆ స్త్రీలు వ్యభిచారులని, హంపన్న వ్యభిచరింప జేసే వ్యాపారియని వ్యభిచారం విషయంలో డబ్బు ఎక్కువ తక్కువల్లో తమను కొట్టవచ్చాడని, ఆత్మరక్షణార్థం తాము కాల్చామని వాదించారు. వాదనలు నడుస్తూండగానే ఈ కేసుకు వ్యతిరేకంగా హిందూ పత్రికలో చాలా వార్తలు, అభిప్రాయాలు వచ్చాయి. చివరకు ఈ కేసులో వ్యభిచార వ్యవహారంలో తేడా రావడంతోనే ఈ ఘటన జరిగిందని, హంపన్న అమాయకుడేమీ కాదన్న వ్యాఖ్యలు చేస్తూ ఈ నేపథ్యంలో ఆంగ్ల సైనికుల దోషం ఏమీ లేదని తేల్చి, నిర్దోషులుగా విడిచి పెట్టాయి. ఇది జాత్యహంకారానికి ఉదాహరణ అంటూ హిందూ దినపత్రిక తీవ్రంగా ఖండించింది. స్థానికులు వీరుడైన హంపన్నపై ఇటువంటి ఘోరారోపణ చేయడాన్ని సహించలేక ఓ స్మారక చిహ్నాం నిర్మించేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టారు. దీనికి హిందూ పత్రిక సహకరించి, తమ పత్రిక ద్వారా విరాళాల కోసం ప్రయత్నాలు సాగించింది. గ్రామస్థులు, హిందూపత్రికవారూ విరాళాలిచ్చిన దాతల సహకారంతో హంపన్న స్మారక చిహ్నాన్ని నిర్మించారు. స్మారక సంఘం వారు స్మారక చిహ్నం నిర్మాణానికి తొమ్మిది చదరపు టడుగుల స్థలాన్ని కొనుగోలు చేసి,



దానిపై ఏడడుగుల ఎత్తుగల రాతిస్తంభం నిలబెట్టి, దానికి ఓ స్మారక ఫలకాన్ని వ్రాయించి పెట్టారు. చుట్టూ ఆవరణ గోడ కూడా కట్టించారు. ఆ శిలాఫలకంపై ఆంగ్లంలో ఈ క్రింది విధంగా చెక్కారు. "%ఎవతీవ శ్రీఅవ్ ష్ట్రవ తీవఘఊఅం శీట +శీశీశ్రీఖజూఖశ్రీఅవఅ ఝఎజూఖఅఖు, ~ష్ట్రవ +ఘ్వ ఎవవజూవతీ, ఎష్ట్రశీ ఎష్ట్రఅశ్రీవ ఎవటవఅఎఅఅస్త్ర షశీ ఎఅఅఎబ షశీఎవఅ ఖష్త్రుఊఅర్ ఖ జూఖతీఎ శీట జుబతీశీజూఘఖఅ ంశీశ్రీఎఅవతీం అఘుతీ~ష్ట్రవ +బత్ఖుఎఝుశ్రీ తీవర్ ఝుఎజూ ఝుం ంష్ట్రశీ ఎఎ శీఅవ శీట~ష్ట్రవఎ శీఅ ాఞశీఎవతీ 4, 1893. ఎవ ఎఅవఎ ష్త్రవతీవ శీఅ ాఞశీఎవతీ 5. ≡ఖఅంవఎ ఎఎ జుబతీశీజూఘఖఅ ఖఅఎ ×అఎఖుఅ ఖఎఎఅతీవతీం%" స్మారకచిహ్నాం ఏర్పాటు, తమకు అవమాన కరమని కొందరు బ్రిటిష్ అధికారులకు తోచి, స్థల విక్రయం రద్దుచేయాలని ప్రయత్నించారు. కాని వ్రాయించిన దస్తావేజు విస్పష్టముగా నుండడం, దానిలో కూడా స్థలం కొనుగోలు స్మారక చిహ్నాం నెలకొల్పేందుకే నన్న సంగతి వ్రాసి వుండడం కారణాలతో ఏమీ చేయలేక పోయారు. డిప్యూటీ పోలీస్ ఇన్స్పెక్టర్ జనరల్ సూపరింటెండెంట్ అయిన లెగ్గట్ ఈ స్మారక చిహ్నాన్ని చూసి చాలా ఆగ్రహించారు. దీనిని ఎలాగైనా తొలగించాలని సిఫారసు చేస్తూ చెన్నపట్టణ ప్రభుత్వం వారికి వ్రాశారు. గుత్తి విలేఖరి యైన కేశవపిళ్లెపై రాజద్రోహ నేరం కింద కేసు నమోదు చేయాలని ప్రయత్నాలు చేశారు. ఐతే ఇవేవీ జరగలేదు. మద్రాసు గవర్నర్ వెన్లక్ ప్రభుత్వం హంపన్న స్మారక చిహ్నాం ఏమీ చేయరాదన్న ఉత్తర్వు చేసింది. ఈ సంఘటనతో హంపన్నతో పాటుగా గుత్తి కేశవపిళ్లే కూడా ప్రజల మనసుల్లో స్థానం సంపాదించాడు. హంపన్న వృత్తాంతంతో ఆయనను స్థానిక ప్రభుత్వం గుర్తించి అనంతపురం, కర్నూలు, బళ్ళారి జిల్లాలకు జిల్లా బోర్డు సభ్యుడిని చేసింది. 1916-17లో ఇతడు కాంగ్రెస్ సభ్యునిగా చురుగ్గా పని చేశాడు. మద్రాసు శాసన మండలి సభ్యునిగా ఎన్నుకో బడ్డాడు. ఆయన గుత్తి తాలూకా బోర్డు ఉపాధ్యక్షుడిగా కూడా పని చేశాడు. మద్రాసు ఫారెస్ట్ సభ్యుడిగా సేవలను అందించాడు. శ్రీలంకలోని భారతీయ వర్తకుల కోరిక మేరకు అక్కడికి వెళ్లి అక్కడి పరిస్థితులను పరిశీలించి ఒక నివేదికను సమర్పించాడు. 1885లో బొంబాయిలో జరిగిన స్వాతంత్ర్యోద్యమ ప్రథమ మహాసభకు అయన హాజరయ్యాడు. కేశవ పిళ్ళై గుత్తి నగరపాలికకు ఎన్నికై, నగర పాలిక సభ్యుడుగా పనిచేశాడు. చివరకు ఆయన నగర పాలికలకు ప్రాతినిధ్యం వహించడానికి మద్రాసు శాసన మండలికి ఎన్నికయ్యాడు. కేశవ పిళ్ళై తన తొలినాటి నుండి రాజకీయాల్లో ఆసక్తి చూపాడు. 1885, డిసెంబరు 28న బొంబాయిలో జరిగిన తొలి భారత జాతీయ కాంగ్రెసు సమావేశంలో, గుత్తి పట్టణ ప్రతినిధిగా పాల్గొన్నాడు. ఆ తర్వాత మరింత తీవ్రవాద పద్ధతులను అవలంబించి కొన్నిసార్లు జైలుకు కూడా వెళ్ళాడు. ఆయన జస్టిస్ పార్టీని, ద్రవిడ ఉద్యమాన్ని గట్టిగా వ్యతిరేకించాడు. కేశవ పిళ్ళై మద్రాసు శాసన మండలిలో చాలాకాలం పాటు పనిచేశాడు. సభలో అనేక సంస్కరణా ప్రతిపాదనలను ప్రవేశపెట్టిన ఘనత ఆయనకు దక్కుతుంది. పానగల్ రాజా ప్రభుత్వం ఆమోదించిన జైలు మార్గదర్శకాలు, జైలు కమిషన్ యొక్క ప్రధాన రచయిత పిళ్ళై. మద్రాసు అటవీ కమిషన్ సృష్టికర్త కూడా ఆయనే. ఆ తర్వాత కేశవ పిళ్ళై శాసనమండలి ఉపాధ్యక్షుడిగా కూడా ఎన్నికై, ఆ హోదాలో కొంతకాలం పని చేశాడు. ఆయన సేవా దృక్పథాన్ని గుర్తించి అప్పటి బ్రిటిష్ ప్రభుత్వం ఇతడిని రావు బహద్దూర్ బిరుదుతో సత్కరించింది.

# వినియోగ దారుల హక్కుల పట్ల అవగాహన అవసరం

వస్తువులు, సేవల నాణ్యత, సామర్థ్యం, స్వచ్ఛత, ధర, ప్రమాణం.. వీటికి సంబంధించిన సమాచారాన్ని తెలుసుకొనే హక్కును కలిగి ఉండటమే వినియోగదారుల యొక్క హక్కు అని అర్థం. భారత దేశంలో 1986లో వినియోగ దారుల ప్రయోజనార్థం, వారి హక్కుల పరిరక్షణ కోసం వినియోగ దారుల హక్కుల పరిరక్షణ చట్టం రూపొందించారు. భారత రాష్ట్రపతి ఆమోదంతో 1986 డిసెంబర్ 24న ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ చట్టం ప్రకారం వినియోగ దారులకు ఆరు హక్కులు ప్రకటించింది. వినియోగ దారుల రక్షణ మానవ ప్రాణాలకు, ఆస్తికి ప్రమాద కారక వస్తువులు, సేవల నుంచి రక్షణ పొందే హక్కు.. అవసరాలు తీర్చడమే కాకుండా, దీర్ఘకాలం మన్నే వస్తువులు, సేవలను పొందాలి. సమాచారం పొందే హక్కు...అవాంఛిత వ్యాపార కార్యకలాపాల నుంచి వినియోగ దారులకు రక్షణ కల్పించేందుకు వస్తు నాణ్యత, బరువు, స్వచ్ఛత, పుష్టి, ప్రమాణం గురించి తెలియ జేయాలి. నాణ్యమైన సేవలు పొందే సమాచారాన్ని తెలుసుకునే హక్కు ఉంది. వస్తువులను, సేవలను ఎంపిక చేసుకునే హక్కు...వివిధ రకాల వస్తువులు, సేవలు పొందేటప్పుడు వాటి మధ్య రేటు తెలుసు కోవడం మంచిది. సముచిత రేటులో నాణ్యత, సేవలు పొందడం. ప్రాతినిధ్యం వహించే హక్కు...వినియోగ దారుల ఆసక్తిని, వారి అవసరాలను సరైన వేదికలు, ఫోరంలలో వినిపించడం. వినియోగ దారుల సంక్షేమార్థం ఏర్పాటు చేసిన వివిధ వేదికలలో ప్రాతినిధ్యం వహించడం. వినియోగ దారుల ఫోరంలో విజ్ఞప్తి చేయడం ద్వారా సేవాలోపాలు, వస్తు లోపాల నుండి పరిహారం పొందే హక్కు... వినియోగ దారులు మోసానికి గురయినప్పుడు ఫోరంలో కేసులు వేసి, తగిన పరిహారాన్ని పొందడం. వినియోగ దారుల విద్య హక్కు... వినియోగ దారులు నిరంతరం తమ హక్కులను తెలుసుకుంటూ, తమ జ్ఞానాన్ని పెంచు కోవడం, నైపుణ్యాలను పెంపొందించు కోవడం ఎంతో అవసరం. గ్రామీణ ప్రాంతాలలో వినియోగ దారులు హక్కుల పట్ల అవగాహన లేక ఎంతో మోస పోతున్నారు. నూతన వ్యాపారాభివృద్ధి సంస్కరణల వల్ల ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ఆన్‌లైన్‌లో, ఈ-కామర్స్, టెలిషాపింగ్ విధానంలో వస్తువుల్ని కొనుగోలు చేస్తున్నారు. ప్రజలను మోసగించే సైబర్ నేరాలు దీని వల్ల చోటుచేసు కుంటున్నాయి. వినియోగ దారులను తప్పుడు ప్రకటనలు, సందేశాలతో మోసగించడం పెరిగి పోతున్నది. దీంతో వినియోగ దారుల హక్కుల రక్షణ కోసం కొత్త చట్టాల ఆవశ్యకత ఏర్పడింది. 1986నాటి చట్టం స్థానంలో 2019లో మరో చట్టాన్ని రూపొందించారు. అది 2020 సంవత్సరంలో అమలులోకి వచ్చింది. వాణిజ్య వ్యాపారాల్లో, ప్రభుత్వ యంత్రాంగంలో, సేవా సంస్థల్లో పనిచేసే వారు నిర్లక్ష్యంగా, మోస పూరితంగా వ్యవహరించి నప్పుడు కఠిన చర్యలు తీసుకు నేందుకు ప్రపంచం లోని చట్టాలన్నింటి కన్నా మెరుగ్గా భారత దేశంలో తొలిసారి 1986లో వినియోగ దారుల హక్కుల పరిరక్షణ చట్టాన్ని రూపొందించారు. తక్కువ సమయంలో, అతి తక్కువ రుసుముతో, దళారుల ప్రమేయం లేకుండా జిల్లా, రాష్ట్ర, జాతీయ వినియోగదారుల ఫోరాల్ని, కమిషన్లను ఆశ్రయించి వ్యక్తిగతంగా సత్వర న్యాయం పొందే సౌలభ్యం దీని ద్వారా లభించింది. ఇప్పుడు సైబర్ నేరాల కారణంగా దాని స్థానంలో కొత్త చట్టాన్ని తెచ్చారు. ఈ నూతన చట్టాన్ని 2020 జూలై 20 నుంచి దేశవ్యాప్తంగా అమలు పరుస్తున్నారు. వినియోగ దారులకు తక్కువ ఖర్చులో, ఇబ్బందులకు తావు లేని రీతిలో, శీఘ్రంగా ఫిర్యాదులను పరిష్కరించే వెసులుబాటు కల్పించాలనే సంకల్పంతో దేశ వ్యాప్తంగా వేరు వేరు స్థాయిలలో వినియోగదారు వేదికలను నెలకొల్పడం జరిగింది. వినియోగదారు రక్షణ చట్టంలోని 9వ సెక్షన్ మూడు అంచెల వివాద పరిష్కార సంస్థల ఏర్పాటుకు మార్గం సుగమం చేసింది. (ఎ) కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ ద్వారా ఏర్పాటు చేసే జాతీయ వినియోగదారు వివాదాల పరిష్కార సంఘం. ఈ కోర్టునే జాతీయ సంఘంగా వ్యవహరిస్తారు. (బి). కేంద్ర ప్రభుత్వం ముందస్తు అనుమతితో రాష్ట్ర ప్రభుత్వం ఒక నోటిఫికేషన్ ద్వారా ఏర్పాటు చేసే రాష్ట్ర వినియోగదారు పరిష్కార సంఘం. ఈ కోర్టునే రాష్ట్ర సంఘంగా కూడా వ్యవహరిస్తారు. (సి). రాష్ట్ర ప్రభుత్వం ఒక నోటిఫికేషన్ ద్వారా ఆ రాష్ట్రంలోని ప్రతి జిల్లాలోనూ ఏర్పాటు చేసే వినియోగదారు వివాదాల పరిష్కార వేదిక. ఈ కోర్టునే డిస్ట్రిక్ట్ ఫోరమ్ గా కూడా వ్యవహరిస్తారు. ఈ ఏజెన్సీలన్నీ వాటి స్వభావం, అధికారాల పరంగా క్వాసీ- జ్యుడీషియల్ యంత్రాంగంగా పని చేస్తాయి. జాతీయస్థాయిలో సెంట్రల్ కన్స్యూమర్ అథారిటీ అనే ప్రత్యేక వ్యవస్థను రూపొందించి తగిన విచారణాధికారాలు, విచక్షణాధికారాలు కల్పించారు. ఇందులో డైరెక్టర్ జనరల్ స్థాయి అధికారితో కూడిన కమిటీ ఉంటుంది. నేరాలకు పాల్పడినట్లు నిరూపితమైన వ్యక్తులపై, సంస్థలపై అవసరమైన చర్యలు తీసుకుంటారు. నూతన చట్టం ప్రకారం.. అరెస్టులు చేయించే అధికారం, మూడు సంవత్సరాల వరకు జైలు శిక్షను, పది లక్షల రూపాయల వరకూ జరిమానాను విధించే అధికారం సెంట్రల్ అథారిటీకి ఉంటుంది. జిల్లా కమిషన్లు ఇచ్చిన తీర్పులపై ఉన్నత రాష్ట్రస్థాయి కమిషన్‌ను ఆశ్రయించేందుకు వ్యతిరేక పార్టీ కనీసం యాభైశాతం లేదా రూ. 25 వేలు రాష్ట్ర కమిషన్‌లో డిపాజిట్ చేయాల్సి ఉంటుంది. గతంలో ఉన్న 30




రోజులకు బదులుగా 45 రోజులుగా కాల వ్యవధిని నిర్ణయించారు. రాష్ట్ర కమిషన్‌లో ప్రెసిడెంట్‌తో పాటు విధిగా నలుగురు సభ్యులుండాలి. రెండు బెంచీలు నిర్వహించి వినియోగ దారులకు సత్వర న్యాయం అందించేందుకు కృషిచేయాలి. ఈ మేరకు రాష్ట్రాలను కేంద్రం ఆదేశించింది. భవిష్యత్తులో జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో అధ్యక్షులు, సభ్యుల నియామకం కాలాన్ని ఐదేండ్లకు బదులు నాలుగేండ్లకు కుదించారు. గరిష్ఠ వయస్సు 65 ఏండ్లుగా నిర్ణయించారు. రాష్ట్ర లీగల్ సెల్ అథారిటీ ఆధ్వర్యంలో వినియోగ దారుల హక్కుల పరిరక్షణ గురించి విస్తృతంగా ప్రచారం చేయాలి. నూతన వినియోగ దారుల హక్కుల పరిరక్షణ చట్టంపై సమగ్ర అవగాహన కల్పించేందుకు పాఠశాలల్లో, కళాశాల, విశ్వ విద్యాలయాల్లో పాఠ్య పుస్తకాల్లో, పాఠ్యాంశాల్లో వినియోగ దారుల విద్య, చట్టం ప్రాధాన్యం, అమలుపై గురించి తెలియ జేయాలి.



# ఎకరానికి 25 వేల రూపాయల చొప్పున రైతన్నలకు నష్టపరిహారం



**జగిత్యాల టౌన్ (మన వెలుగు) మార్చి 27:** తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల కురిసిన అకాల వరగండ్ల వర్షాలతో 16 జిల్లాల్లోని 78 మండలాలలో 16250 ఎకరాలలో జరిగింది. ఎకరానికి 25 వేల రూపాయల చొప్పున రైతన్నలకు నష్టపరిహారం చెల్లించాలని జగిత్యాల జిల్లా బీసీ సంక్షేమ సంఘం డిమాండ్ చేస్తుంది. జగిత్యాల జిల్లా కేంద్రంలో రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల కురిసిన అకాల వడగండ్ల వర్షాలతో 16 జిల్లాల్లోని 78 మండలాల్లో 16250 ఎకరాలలో పంట నష్టం జరిగింది. ఈ వర్షాలతో వరి, మొక్కజొన్న, మామిడి, నువ్వు, దోస లతో పాటు ఇతర పంటలకు భారీగా నష్టం వాటిల్లింది. ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్, వరంగల్, మెదక్, సిద్దిపేట, కొమరంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, ఖమ్మం, నల్గొండ, మహబూబ్?నగర్, జగిత్యాల జిల్లాల్లో భారీగా పంట నష్టం ఏర్పడింది. 15 రోజులలో కోతకు వచ్చే సమయంలో అకాల వడగండ్ల వర్షానికి నిమిషాల్లో పంటలు నేలమట్టమైనవి. 16 జిల్లాల్లోని రైతన్నలు రాత్రనకా, పగలనకా కష్టపడి పండించిన పంటలు చేతికి అందే సమయంలో వడగండ్ల వాన వారి జీవితాలలో విషాదాన్ని నింపింది. రైతన్నలు గుండెలు పగిలేలా ఏడుస్తున్నారు కావున రైతన్నల కుటుంబాలకు ఎకరానికి 25 వేల చొప్పున నష్టపరిహారం వెంటనే చెల్లించాలని బీసీ సంక్షేమ సంఘం డిమాండ్ చేస్తుంది. క్షేత్రస్థాయిలో అధికారులతో సర్వేలు చేయించి నష్టపోయిన రైతన్నలను ఆదుకోవాలని డిమాండ్ చేస్తుంది. లేనిచో రాష్ట్రవ్యాప్తంగా రైతన్నలతో పాటు కలిసి రాస్తారోకోలు ధర్నాలు చేవడతామని హెచ్చరిస్తున్నాము. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ, బి.సి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కొక్కు గంగాధర్, బి.సి యువజన సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ తిరుపురం రాంచందర్, బి.సి మహిళా సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి రాచకొండ రోజా (న్యాయవాది), బిసి సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గుంటి గంగారాం, బిసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు దండుగుల వంశీ, బిసి సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షురాలు బండపెల్లి మల్లీశ్వరి, బిసి సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు రాపర్తి రవి, యూత్ కో-ఆర్డినేటర్ హృషికేష్, బండపెల్లి నర్సయ్య, బిసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ సిబ్బందికి ఆధునాతన ట్రాఫిక్ పరికరాలు అందజేసిన జిల్లా ఎస్పీ




**జోగులాంబ గద్వాల్ (మన వెలుగు) మార్చి 27 :** జిల్లా పరిధిలో రోడ్డు ప్రమాదాలను నియంత్రించడంలో బాగంగా అమలు పరిచే ట్రాఫిక్ నియమాలను మరింత పకడ్బందీ గా అమలు పరుచటకు అధునాతన పరికరాలు పోలీస్ సిబ్బందికి అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు తెలిపారు. అందుకు సంబంధించిన ఫ్లెక్సబుల్ ఐరన్ బారికేడ్స్-10, రిఫ్లెక్ట్ జాకెట్స్ -10, బ్రీత్ అనలైసర్స్ - 09, బొల్లార్డ్స్ -50, బాటమ్స్ -20 , రేడియం టేప్ రోలర్స్ -25 పరికరాలను జిల్లా ఎస్పీ గారు ఈ రోజు తన ఛాంబర్ లో ట్రాఫిక్ ఎస్సై బాల చందర్ కు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, జిల్లాలో ట్రాఫిక్ నియమాలను మరింత పకడ్బందీగా అమలు పరచడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు అధునాతన ట్రాఫిక్ పరికరాలను ట్రాఫిక్ మరియు పోలీస్ సిబ్బందికి అందుబాటులోకి తేవడం జరిగిందనీ అన్నారు. గతంలో ఉన్నా బ్రీత్ ఆనలైసర్ స్థానంలో మార్పులు జరిగి నాబ్ లేకుండానే కేవలం బ్లో చెయ్యడం ద్వారానే అది సెన్సార్ తో పని చెయ్యడం ద్వారా మద్యం సేవించిందా లేదా అనేది ఈ నూతన పరికరం ద్వారా కన్ఫర్మ్ చేసుకోవచ్చని అన్నారు . కాలానుగుణంగా పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీని నియంత్రిం చడానికి , ప్రజలు రోడ్డు ప్రమాదాలకు గురికాకుండా సురక్షితంగా గమ్యస్థానాలకు చేరడానికి మరియు ట్రాఫిక్, పోలీస్ సిబ్బంది ఎఫెక్టివ్ గా విధులు నిర్వహించడానికి ఈ ట్రాఫిక్ పరికరాలు ఎంతగానో ఉపయోగపడతాయని జిల్లా ఎస్పీ అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ ఏ ఒ సతీష్ కుమార్, ట్రాపిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# వాటర్ సప్లై లీకేజ్ పనులను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్




**మెట్ పల్లి (మన వెలుగు) మార్చి 27 :** మున్సిపల్ కమిషనర్ మోహన్ పాత మున్సిపల్ ఎదురుగా వాటర్ సప్లై లీకేజ్ పనులను గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. పట్టణంలో వాటర్ లీకేజ్ లేకుండా మరియు మంచినీరు కలుషితం కాకుండా చూడాలని ప్రతి 15 రోజులకు ఒకసారి వాటర్ ట్యాంకులు కడగాలని ట్యాంకులలో బ్లీజింగ్ పౌడర్ కలపాలని సిబ్బందికి ఆదేశించారు. మిషన్ భగీరథ నల్లనీరు పట్టుకోకుండా రోడ్లపై వదిలేసినచో ఆ నల్లాలను డిష్ కనెక్షన్ చేయాలని ఆదేశించినారు. నల్ల బిల్లులు కట్టని వారు వెంటనే కట్టాలని తెలిపారు. సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం వహించినచో కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు , ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.

# కోనో కార్పస్ చెట్లను తొలగించాలని మున్సిపల్ కమిషనర్ కు వినతి



**మెట్ పల్లి (మన వెలుగు) మార్చి 27 :** కోనో కార్పస్ చెట్లను తొలగించాలని మున్సిపల్ కమిషనర్ కు 7వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అబ్దుల్ జాకీర్ వినతి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మెట్ పల్లి పట్టణంలోని రహదారి మధ్యలో డివైడర్ల నడుమ ఉన్న కోనో కార్పస్ చెట్ల వలన పట్టణ ప్రజలు శ్వాసకోశ సంబంధ వ్యాదుల భారీన పడే ప్రమాదం ఉందని.వాటిని తొలగించి ఏవైనా పూల మొక్కలు నాటితే ఆరోగ్యంతో పాటు ఆహ్లాదం కూడా ఉంటుంది. కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు, కొమిరెడ్డి కరం సూచనల మేరకు కోనో కార్పస్ చెట్లను తొలగించాలని అన్నారు.

# వరకట్న వేధింపుల కేసులో నిందితుడికి ఒక సంవత్సర కఠిన కారగార జైలు శిక్ష

**- 4 వేలు జరిమానా**

**కోరుట్ల (మన వెలుగు) మార్చి 27:** వరకట్న వేధింపు కేసులో ఒకరికి ఒక సంవత్సరం కఠిన కారాగార జైలు శిక్షతో పాటు 4000 రూపాయల జరిమాన విదిస్తూ కోరుట్ల జెఎఫ్సీఎం జడ్జి పావని తీర్పునిచ్చారు. సిఎంఎస్ ఎస్ఐ కథనం ప్రకారం.. కోరుట్లకు చెందిన రాముకు కథలాపూర్ మండలం సిరికొండ గ్రామానికి చెందిన యశోదకు 2007 సంవత్సరంలో వివాహం జరిగింది. కొన్ని సంవత్సరాల తర్వాత అదనపు కట్నం తేవాలంటూ రాము తన భార్య యశోద ను తరుచూ వేధించేవాడు. ఈ విషయంలో పెద్దమనుషుల సమక్షంలో పలు పంచాయతీలు సైతం జరిగాయి అయినప్పటికీ రాము మారకుండా మరోసా రి తన భార్యను వేధించడం తో పాటు 2016 జూన్ లో అదనపు కట్నం కోసం వేధిస్తూ, బెదిరిస్తూ భయభ్రాంతులకు గురి చేయగా, బాధితురాలు కోర్టు ద్వారా కోరుట్ల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్సై కృష్ణ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరిగింది. కోర్టు కానిస్టేబుల్ సురేష్ సాక్షులను ప్రవేశపెట్టగా అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రణయ్ తమ వాదన వినిపించగా నేరం రుజువు కావడంతో నిందితుడికి ఒక సంవత్సరం కఠిన కారాగార శిక్షతో పాటు 4000 రూపాయల జరిమానా విధిస్తూ న్యాయమూర్తి గురువారం తీర్పునిచ్చారు.

# తాజా మాజీ సర్పంచ్ ల అరెస్టు




**బుగ్గారం (మన వెలుగు) మార్చి 27 :** జగిత్యాల జిల్లా బుగ్గారం మండలంలోని తాజా మాజీ సర్పంచ్ లను, మహిళా సర్పంచ్ ల భర్తలను గురువారం పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. పెండింగ్ బిల్లుల కోసం నిరసనలతో పాటు తాజా మాజీ సర్పంచ్ లు అసెంబ్లీని ముట్టడించ కుండా ఆపేందుకు పోలీసులు బుధవారం రాత్రి నుండే వీరిని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా సర్పంచ్ పదవీ కాలంలో అప్పులు చేసి అభివృద్ధి పనులు చేశామని అన్నారు. అప్పులు తీర్చలేక ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి నెలకొందని అన్నారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పెండింగ్ బిల్లులు మొత్తం చెల్లించి మమ్మల్ని ఆదుకోవాలని వారు కోరారు. శాంతి యుతంగా మా నిరసనలు తెలుపుతూ మా బిల్లులు చెల్లించాలని కోరితే అక్రమంగా అరెస్టు చేసి నిర్బంధించడం అన్యాయం అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. బుగ్గారం ఎస్సై శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని గంగాపూర్, యశ్వంతరావు పేట సర్పంచ్ లు బోరగండ్ల జగన్, కోల రాజు లతో పాటు బుగ్గారం, చిన్నాపూర్, షేకల్ల, సిరికొండ సర్పంచ్ ల భర్తలు మూల శ్రీనివాస్ గౌడ్, ధమ్మ నర్సింగ్, వెల్కటూరి రమేష్, చెన్నమల్ల ప్రవీణ్ లను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు.

# పేకాట స్థావరంపై సీసీఎస్ పోలీసుల దాడి

**- 6 గురి అరెస్ట్ 32490 రూపాయల నగదు స్వాధీనం**



**మేడిపల్లి (మన వెలుగు) మార్చి 27 :** మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని కల్వకోట గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు పేకాట స్థావరం పై సీసీఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో దాడి చేసి 6 గురిని అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 32,490 రూపాయల నగదు,6 సెల్ ఫోన్ లు స్వాధీనం చేసుకోవడం జరిగింది. జిల్లా ఎస్పీ ఆదేశాలతో అక్రమ,అసాంఘిక కార్య క్రమాలపై నిఘా పటిష్టం చేసి,పక్క సమాచారంతో దాడులు నిర్వహిస్తున్నట్లు సిసిఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు. ఈ దాడుల్లో సీసీఎస్ సిఐ శ్రీనివాస్, హెడ్ కానిస్టేబుల్ రమేశ్,కానిస్టేబుళ్లు వినోద్ రమేష్ పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు




**జగిత్యాల ప్రతినిధి (మన వెలుగు) మార్చి 27 :** జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణనే లక్ష్యంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సురక్షిత ప్రయాణం అనే కార్యక్రమంలో భాగంగా కొండగట్టు ఘాట్ రోడ్డు నుండి వాహనాలు కిందకు వచ్చి నేషనల్ హైవే 63 ని కలిసే వద్ద తరచుగా రోడ్డు ప్రమాదాలు సంభవించడంతో మల్యాల సిఐ రవి,ఎస్ఐ నరేష్ ఆధ్వర్యంలో ప్రజల భద్రతను దృష్టిలో పెట్టుకొని రెండు స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయడం జరిగిందని. దీని వల్ల అధిక వేగంతో వస్తున్న వాహనాలు నియంత్రణ లోకి వచ్చి ప్రమాదాల సంఖ్య గణనీయంగా తగ్గే అవకాశం ఉంటుందని అన్నారు. రోడ్డు ప్రమాదల నివారణ లో ప్రజలు కూడా భాగస్వాములై ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ రోడ్డు ప్రమాదలను నివారిచడంలో కృషి చేయాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి పోలీసులు తీసుకున్న చొరవను స్థానిక ప్రజలు అభినందించారు.

# సెర్ఫ్ లక్ష్యాల సాధనకు కట్టుదిట్టమైన చర్యలు

- పెండింగ్ కమీషన్ బకాయిలు ఐకెపి కేంద్రాలకు చెల్లించేలా చర్యలు
- స్టిచ్చింగ్ కేంద్రాల ద్వారా ప్రైవేటు ఆర్డర్లు సైతం చేపట్టాలి
- నవంబర్ వరకు జిల్లా సమైక్య భవనాల నిర్మాణం పూర్తి చేయాలి
- సెర్ఫ్ కార్యక్రమాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించి న పంచాయతీరాజ్ కార్యదర్శి




**ములుగు ప్రతినిధి (మన వెలుగు) మార్చి 27:** సెర్ఫ్ సంస్థ నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనకు కట్టుదటమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్ అన్నారు. గురువారం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి, సెర్ఫ్ కార్యక్రమాల పై సెర్ఫ్ సీఈఓ డి. దివ్య తో కలిసి జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు తో కలిసి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి మాట్లాడుతూ యాసంగి మార్కెటింగ్ సీజన్ లో సెర్ఫ్ ద్వారా ఏర్పాటు చేయబోయే ఐకేపి కొనుగోలు కేంద్రాల సంఖ్య గణనీయంగా పెంచాలని రాష్ట్ర ముఖ్య మంత్రి నిర్ణయించారని తెలిపారు. ప్రస్తుతం 33 శాతం ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఈ సీజన్ నుంచి 50 శాతానికి పెంచేలా ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు. జిల్లాలలో ఇతర శాఖల ద్వారా ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాలు చేయలేని పక్షంలో ఆ కేంద్రాలను ఐకెపి లకు బదిలీ చేయాలని, అదనపు వరి ధాన్యం దిగుబడి నేపథ్యంలో నూతన కేంద్రాల ఏర్పాటు సైతం స్వశక్తి మహిళా సంఘాల చే ప్రారంభించాలని కలెక్టర్ లకు తెలిపారు. ఐకెపి కొనుగోలు కేంద్రాలకు అవసరమైన తేమ శాతం యంత్రాలు, ప్యాడి క్లీనర్లు, వేయింగ్ యంత్రాలు, ఇతర సామాగ్రి అందించాలని అన్నారు. నూతనంగా ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాల మహిళా సంఘాల సభ్యులకు అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేసినందుకు పౌరసరఫరాల శాఖ నుంచి రావాల్సిన కమీషన్ మహిళా సంఘాలకు అందడం లేదని దీనిపై జిల్లా స్థాయిలో కలెక్టర్లు సమీక్ష నిర్వహించి పెండింగ్ కమీషన్ చెల్లింపులు పూర్తయ్యేలా చూడాలని, గన్ని బ్యాగులు రీకన్సిలేషన్ ప్రక్రియ చేపట్టాలని అన్నారు. స్వశక్తి మహిళా సంఘాలచే రైస్ మిల్లుల ఏర్పాటు ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. పౌర సరఫరాల శాఖ, సెర్ఫ్ సమన్వ యంతో భారత ఆహార సంస్థకు బియ్యం సరఫరా చేసే దిశగా కార్యాచరణ తయారు చేసుకోవాలని అన్నారు. దివ్యాంగులకు యూ.డి.ఐ.డి. కార్డుల జారీ ప్రక్రియ వేగవంతం చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా సమీక్షించి దివ్యాంగులకు నిర్ధారణ పరీక్షల నిర్వహణ కోసం స్లాట్ బుకింగ్ ప్రక్రియ ప్రారంభించాలని అన్నారు. నిర్ధారణ క్యాంపుల నిర్వహణ కోసం ఆసుపత్రిలో అవసరమైన సదుపాయాల కల్పనకు ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ లకు సూచించారు. దివ్యాంగులకు ప్రభుత్వ కార్యాలయాల్లో అవసరమైన వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని, అవసరమైన నిధులు విడుదల చేయడం జరుగుతుందని అన్నారు. కుటుంబంలో వృద్ధాప్య పింఛన్ పొందుతున్న వృద్దులు ఎవరైనా మరణిస్తే, వారి జీవిత భాగస్వామికి అర్హత ఉంటే వెంటనే పెన్షన్ మంజూరు చేయాలని కలెక్టర్ లకు సూచించారు. డిఆర్డిఓ, ఎంపిడిఓ, పంచాయతీ కార్యదర్శి, మున్సిపల్ కమీషనర్లతో సమావేశం నిర్వహించి ఇటువంటి కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. 3 నెలలు ఫించన్ తీసుకోని లబ్ధిదారు లు వలస వెళ్లినట్లు సిస్టమ్ నమోదు చేస్తుందని అన్నారు. వలస వెళ్లినట్లు నమోదు అయిన వివరాలను అధికారులు పరిశీలన చేసుకొని పెన్షన్ తీసుకోక పోవడానికి గల కారణా లు తెలుసుకోవాలని, లబ్ధిదారులు మరణిస్తే వివరాలను అప్ డేట్ చేయాలని అన్నారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలను స్వశక్తి మహిళా సంఘాలతో ట్యాగింగ్ చేసి స్కూల్ యూనిఫాం కుట్టు ప్రక్రియ సకాలంలో జరిగేలా చూడాలని అన్నారు. స్కూల్ యూనిఫాం కుట్టు పనులకు సంబంధించి అవసరమైన కటింగ్ మిషన్, ఇతర పరికరాలు సిద్ధం చేసుకోవాలని, మహిళా సంఘాల ద్వారా కుట్టు పనులు వేగవంతం అయ్యేలా చూడాలని, జూన్ నెల వరకు ఈ పనులు పూర్తి కావాలని అన్నారు. స్కూల్ యూనిఫామ్ కుట్టు పనులకు సంబంధించి కూలీ క్రింద 50 రూపాయలు మాత్రమే వచ్చినట్లు మహిళా సంఘాల సభ్యులు చెబుతు న్నారని, దీనిని క్షేత్రస్థాయిలో కలెక్టర్లు పరిశీలన చేసి పెండింగ్ చెల్లింపులకు సంబంధించిన బిల్లులు సమర్పించే లా చూడాలని, ప్రభుత్వానికి సమర్పించిన ప్రతి బిల్లు చెల్లింపు పూర్తవుతుందని అన్నారు. స్వశక్తి మహిళ సంఘా ల ద్వారా సృష్టించబడిన స్టిచ్చింగ్ సెంటర్ లు పూర్తి స్థాయిలో వినియోగించేలా ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు అంగన్వాడీ కేంద్రాలకు యూనిఫామ్ కుట్టిన తర్వాత ప్రైవేట్ గా కూడా కుట్టు పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ బంకులను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి నిర్ణయించారని, ముందుగా జిల్లా స్థాయిలో పెట్రోల్ బంకుల ఏర్పాటుకు అనువైన భూములు గుర్తించాలని అధికారులకు సూచించారు. అసెంబ్లీ నియోజకవర్గాలు, మండల కేంద్రాల స్థాయిలలో కూడా పెట్రోల్ బంకుల ఏర్పాటుకు కార్యాచరణ ఉంటుందని ఆయన అధికారులకు తెలిపారు. మహిళలచే చేపట్టే పెట్రోల్ బంక్ లలో ఎలక్ట్రిక్ వాహనాల చార్జింగ్ స్టేషన్, పిల్లలు ఆడుకునేందుకు ఆట స్థలం, క్యాంటీన్, చిన్న హెూటల్ ఏర్పాటు చేసేందుకు వీలుగా ఉండాలని అన్నారు. మహిళా శక్తి మాల్స్ ఏర్పాటు కూడా అవకాశాలు కల్పించాలని అన్నారు. జిల్లా సమాఖ్య భవన నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. ఇందిరా మహిళా శక్తి బజార్ కింద షాప్స్ ఏర్పాటుకు ప్రతి జిల్లాకు లక్ష్యాలు నిర్దేశించడం జరిగిందని అన్నారు. ఇందిరా మహిళా శక్తి బజార్ లలో ప్రజలకు అవసరమైన సామాగ్రి అందుబాటులో ఉండాలని, బజార్ ఎల్లప్పుడూ ప్రజలతో కిటకిటలాడేలా ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లాలలో వివిధ సమయా లలో నిర్వహించిన తనిఖీలలో అవకతవకలు గమనించి లైసెన్స్ రద్దు చేసిన పెట్రోల్ బంక్ లను మహిళా సంఘాలకు కేటాయించాలని అన్నారు. మహిళా సంఘాల సభ్యులకు ప్రమాద బీమా, సాధారణ బీమా పథకం ప్రభుత్వం అమలు చేస్తుందని, మరణించిన మహిళా సంఘాల సభ్యుల సరైన డాక్యుమెంట్ లను పరిశీలించి సరైన లబ్ధిదారులకు ఈ సహాయం అందేలా చూడాలని అన్నారు.

జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా సమీక్షించి జిల్లాలో ఎంతమంది మహిళా సంఘాల సభ్యులు మరణించారు, వారిలో ఎంత మందికి ప్రమాద బీమా, సాధారణ భీమా అమలు అవుతుంది పరిశీలించి సంబంధిత లబ్ధిదారులకు సహాయం అందజే యాలని అన్నారు. ఈ వీడియో సమావేశం లో ఆర్ డబ్లు ఎస్ ఎస్.సి. మల్లేశం, డి ఎం సివిల్ సప్లయి రాంపతి, అడిషనల్ డి ఆర్ డి ఓ బాలస్వామి, డి ఈ ఓ పాణిని, డి డి పోచం, డి డబ్ల్యూ ఓ శిరీష, ఆర్ ఎం ఓ లు డా. నరేష్, డా. సురేష్ కుమార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అరులైన వారందరికీ రేషన్ కార్డులు అందించాలి

**- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ**




**కరీంనగర్ (మన వెలుగు) మార్చి 27:** అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు అందించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మానకొండూర్ మండల తాసిల్దార్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం అధికారం లోకి వచ్చేముందు ఇచ్చిన హామీలు అమలు చేయాలని. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు ఇళ్ల స్థలాలు, రైతు భరోసా, మహిళలకు 2500, గ్యాస్ 500,గ్రామీణ ఉపాధి కార్మికులకు 12,000,అమలు చేయాలని తాసిల్దార్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ప్రభుత్వ అధికారులకు వచ్చే సంవత్సరం గడిచిన గాని పడేసిన చాప కింద నీరులా ఉంది అందుకు రాష్ట్ర ప్రభుత్వం హామీలన్నీ అమలు చేయాలని లేనియెడల రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కవ్వంపల్లి అజయ్, ఉపాధ్యక్షులు రాయికంటి శ్రీనివాస్,జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్ల రాజు,రవీందర్ ,మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# సభ వీడనున్న పెద్దలకు ఘన సత్కారం..



శాసనమండలిలో పదవీ కాలం పూర్తి చేసుకున్న సభ్యులను ఘనంగా సత్కరించారు. శాసనమండలి ఆవరణలో జరిగిన కార్యక్రమంలో మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి చేతుల మీదుగా పదవీ కాలం పూర్తి చేసుకున్న తొమ్మిది మంది సభ్యులను సత్కరించారు. మార్చి 29వ తేదీతో పదవీ కాలం ముగుస్తున్న టీ.జీవన్ రెడ్డి , కూర రఘోత్తమ రెడ్డి, అలుగుబెల్లి నర్సిరెడ్డి, మహమూద్ అలీ, సత్యవతి రాథోడ్, శేరి సుభాష్ రెడ్డి, యెగ్గె మల్లేశం, మిర్జా రియాజుల్ హుస్సేన్ ఎఫెండీతో పాటు మే 1 వ తేదీతో పదవీ కాలం పూర్తి చేసుకుంటున్న ఎంఎస్ ప్రభాకర్ రావుని సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండ ప్రకాష్, మంత్రులు డి. శ్రీధర్ బాబు, దామోదర రాజనర్సింహ, పలువురు శాసనమండలి సభ్యులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

# వృద్ధాప్య పెన్షన్ పొందుతున్న కుటుంబ వ్యక్తి మరణిస్తే భార్యకు లేదా భర్తకు వెంటనే పెన్షన్ మంజూరు

**– జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్**

**ములుగు ప్రతినిధి (మన వెలుగు)** మార్చి 27 : కుటుంబంలోని భార్య లేదా భర్త ప్రస్తుతం వృద్ధాప్య పెన్షన్ పొందుతున్న వ్యక్తి మృతి చెందిన పక్షంలో భర్త చనిపోతే భార్యకు వృద్ధాప్య లేదా వితంతు పింఛను, భార్య చనిపోతే భర్త 57 సంవత్సరాలు దాటినట్లయితే వృద్ధాప్య పింఛను వెంటనే మంజూరు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, రాష్ట్ర పంచాయితి రాజ్ గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, ప్రిన్సిపల్ సెక్రెటరీ



ఆదేశాల మేరకు జీవో ఎమ్మెస్ నెంబర్ 31 ప్రకారం పెన్షన్ మంజూరు చేయడం జరుగుతుందని వివరించారు. నూతన పెన్షన్ పొందాలంటే గ్రామ పంచాయతీ సెక్రెటరీ కి స్పౌజ్ ఆధార కార్డ్ జిరాక్స్, బ్యాంకు పాస్ బుక్ జిరాక్స్, మరణించిన వృద్ధాప్య పెన్షన్ దారుని మరణ ధృవీకరణ పత్రముహా అందచేయాలని తెలిపారు. జిల్లాలో ఎవరైనా వృద్ధాప్య పెన్షన్ పొందుతూ వ్యక్తి మరణించిన పక్షంలో ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఆ ప్రకటనలో కోరారు.

**పెన్షన్ దారుల వివరాలను నమోదు చేయాలి :-**

గ్రామాలలో పలు రకాల పెన్షన్లను పొందుతున్న లబ్ధిదారుల వివరాలను, మృతి చెందిన వారి వివరాలను ఎప్పటికప్పుడు ప్రత్యేక రిజిస్టర్ లో నమోదు చేయాలని కలెక్టర్ గ్రామపంచాయతీ సెక్రటరీలను ఆదేశించారు. మరణించిన వృద్ధాప్య పెన్షన్ దారుని యొక్క భార్య లేదా భర్త వివరాలను మండల స్థాయిలో ఎంపీడీఓ ఎప్పటి కప్పుడు నివేదిక సమర్పించాలని, పంచాయితీ సెక్రెటరీ ఇచ్చిన నివేదిక ప్రకారం కంప్యూటర్ ఆపరేటర్ లాగిన్ లో నమోదు చేసిన వివరాలను ఎంపీడీఓ పరిశీలించి ధృవీకరణ చేయాలని సూచించారు. అనంతరం జిల్లా స్థాయిలో పరిశీలించి వెంటనే పెన్షన్ మంజూరు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.



# 2,000 వీసా దరఖాస్తుల రద్దు

వాషింగ్టన్ : 2,000 వీసా దరఖాస్తులను రద్దు చేస్తున్నట్లు భారత్‌లోని అమెరికా రాయబార కార్యాలయం బుధవారం ప్రకటించింది. ఈ దరఖాస్తులన్నీ బాట్స్( ఆటోమేటిక్ సాఫ్ట్‌వేర్) నుండి వచ్చాయని పేర్కొంది. తమ విధానాలను ఉల్లంఘించే ఏజెంట్లు, ఫిక్లర్ల పట్ల ప్రభుత్వం కఠినంగా వ్యవహరించనున్నట్లు రాయబార కార్యాలయం పేర్కొంది. అనుబంధ ఖాతాల షెడ్యూలింగ్ అధికారాలను కూడా నిలిపివేస్తున్నట్లు తెలిపింది."భారత్‌లోని బాట్స్ నుండి వచ్చిన సుమారు 2,000 వీసా అపాయింట్‌మెంట్‌లను రద్దు చేస్తున్నాం. మా షెడ్యూలింగ్ విధానాలను ఉల్లంఘించే ఏజెంట్లు, ఫిక్సర్‌ల పట్ల కఠినంగా వ్యహరిస్తాం. వెంటనే అమల్లోకి వచ్చేలా ఈ అపాయింట్‌మెంట్‌లను రద్దు చేస్తున్నాం. ఖాతాల షెడ్యూలింగ్ అధికారాలను నిలిపివేస్తున్నాం" అని పోస్ట్‌లో పేర్కొంది.

# వక్ఫ్ సవరణ బిల్లుకి వ్యతిరేకంగా అసెంబ్లీలో తీర్మానాన్ని ప్రవేశపెట్టిన ఎం.కె స్టాలిన్

చెన్నై : కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన వక్ఫ్ సవరణ బిల్లు 2024కు వ్యతిరేకంగా తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె స్టాలిన్ గురువారం రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా వక్ఫ్ సవరణ బిల్లు ముస్లిం హక్కుల్ని నాశనం చేస్తోంది స్టాలిన్ అన్నారు. నేడు ఆయన ఈ బిల్లుపై అసెంబ్లీలో మాట్లాడుతూ.. 'కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర హక్కులు, సంస్కృతి సంప్రదాయాలకు వ్యతిరేకంగా పథకాలను ప్రవేశపెడుతోంది. భారతదేశంలో వివిధ సంస్కృతులు, సంప్రదాయాలు, భాషలు ఉన్నాయి. కానీ వారు రాష్ట్రాలపై ప్రతీకారం తీర్చుకునే ఉద్దేశంతోనే వీటన్నింటినీ చేస్తున్నారు. ఇటీవల కేంద్రం తెచ్చిన వక్ఫ్ సవరణ బిల్లు ముస్లింలకు వ్యతిరేకంగా ఉంది. ఈ బిల్లు ముస్లిం



హక్కుల్ని నాశనం చేస్తోంది. కేంద్ర ప్రభుత్వం ముస్లింల సంక్షేమం గురించి గానీ, హక్కుల గురించి గానీ ఎప్పుడూ ఆలోచించలేదు. కాబట్టి కేంద్రం తెచ్చిన ఈ బిల్లుకి వ్యతిరేకంగా మేము తీర్మానం చేయాల్సిన స్థితిలో ఉన్నాము' అని ఆయన అన్నారు.

వక్ఫ్‌బోర్డులో ఇద్దరు ముస్లిమేతరులు భాగం కావడం.. వక్ఫ్ ఆస్తుల్ని ఆక్రమించుకోవడానికి ఒక మార్గం. దీనికే ముస్లింలు భయపడుతున్నారు. ఇది మత స్వేచ్ఛకు విరుద్ధం. ముస్లిం మనోభావాలను దెబ్బతీస్తోంది. వీటిపై కేంద్ర ప్రభుత్వం పట్టించుకోదు.


ఈ బిల్లు జెపిసిలోని డిఎంకె సభ్యులు ఎ.రాజా, ఎం.ఎం అబ్దుల్లా దీనికి వ్యతిరేకంగా మాట్లాడారు. డిఎంకెతో సహా అనేక పార్టీలు దీనిని వ్యతిరేకించాయి. వక్ఫ్ బిల్లును పార్లమెంటులో ఎప్పుడైనా ప్రవేశపెట్టవచ్చు. ప్రతిపక్షంగా ఈ బిల్లును మేము వ్యతిరేకిస్తున్నాము. ఈ సవరణ భవిష్యత్తులో వక్ఫ్‌బోర్డును అణిచివేస్తుంది. అందుకే వక్ఫ్ సవరణ బిల్లుకి వ్యతిరేకంగా నేను తీర్మానాన్ని ప్రవేశపెడుతున్నట్లు స్టాలిన్ తెలిపారు.

# వృక్షశాస్త్రంలో పోరిక రమేష్ కు డాక్టరేట్



**ములుగు ప్రతినిధి (మన వెలుగు) మార్చి 27 :**ములుగు మండలం దేవగిరిపట్నం గ్రామానికి చెందిన పోరిక రమేష్ జుమ్మిలాల్ మరియు బుల్లిబాయి దంపతుల కుమారుడు. గిరిజన బంజారా కుటుంబానికి చెందిన వారు, వీరిది వ్యవసాయ ఆధారిత కుటుంబం. 100 సంవత్సరాల చరిత్ర కల్గిన ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ప్రతిష్టాత్మక విద్యా గౌరవాన్ని సాధించడానికి అనేక సవాళ్లను అధిగమిం చి వెనుకబడిన జిల్లాలోని మారుమూల గ్రామంలో పుట్టి పెరిగి. ఆయన అంకితభావం మరియు పట్టుదల ఆయనను ఈ ప్రతిష్టాత్మక విద్యా గౌరవాన్ని సాధించాడు. నల్లమల అడవిలో కనిపించే అరుదైన స్థానిక ఔషధ మొక్క అయిన ఆర్గిరియా క్యూనియాటా యొక్క మధుమేహ నిరోధక లక్షణాలపై ఆయన పరిశోధన దృష్టి సారించింది.స్టడీస్ ఆన్ ఫైటోకెమికల్ ప్రొఫైలింగ్ అండ్ దేర్ బయోలాజికల్ యాక్టివిటీస్ ఆఫ్ ఆర్గిరియా క్యూనియాటా (విల్డ్) కెర్ గావ్ల్ అనే పరిశోధన అంశం పై ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పోరిక రమేష్ కు వృక్షశాస్త్రంలో డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (పిహెచ్.డి) డిగ్రీని ప్రదానం చేసింది. ఆయన పరిశోధన హైదరాబాద్ లోని ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని వృక్షశాస్త్ర విభాగంలో మాలిక్యులర్ జెనెటిక్స్ అండ్ బయోటెక్నాలజీ లాబొరేటరీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ బి. కిరణ్ కుమార్ పర్యవేక్షణలో జరిగింది.రమేష్ కు డాక్టరేట్ రావడంపై ఉస్మానియా యూనివర్సిటీ వృక్షశాస్త్రం విభాగంకు చెందిన ప్రొఫెసర్స్, ఉస్మానియాలో పలువురు ఉద్యోగులు, తోటి పరిశోదకులు అభినందించారు. తన సొంత గ్రామంలో కూడా పలువురు రమేష్ కు ప్రశంశించా రు. కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.

# స్వదేశీ ఆయుధాల కోసం రూ.6,900 కోట్లతో ఒప్పందాలు




ఢిల్లీ: భారత సైన్యం యొక్క కార్యాచరణ సంసిద్ధతను పెంపొందించడానికి భారత్ ఫోర్జ్ లిమిటెడ్, టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్ లిమిటెడ్‌తో రక్షణ మంత్రిత్వ శాఖ బుధవారం ఢిల్లీలో దాదాపు రూ. 6,900 కోట్లతో ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. 52 క్యాలిబర్ అడ్వాన్స్‌డ్ టోవ్డ్ ఆర్టిలరీ గన్ సిస్టమ్స్ (ఎటిఎజిఎస్) మరియు హై-మొబిలిటీ 6ఐ6 గన్ టోయింగ్ వాహనాల సేకరణ కోసం ఈ ఒప్పందాలపై సంతకం చేసింది. ఈ సంతకంతో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2024 25లో ఇప్పటివరకు మూలధన సేకరణ కోసం మంత్రిత్వ శాఖ రూ 1.40 లక్షల కోట్ల విలువైన ఒప్పందాలను పొందిందని ఒక ప్రకటనలో తెలిపింది.

సెక్రటేరియట్ భవనంలోని సౌత్ బ్లాక్‌లో రక్షణ కార్యదర్శి రాజేష్ కుమార్ సింగ్ సమక్షంలో ఒప్పందాలు కుదుర్చుకున్నారు. ఎటిఎజిఎస్ ను భారత్ ఫోర్జ్, టిఎఎస్ఎల్ భాగస్వామ్యంతో పూణేలోని డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (డిఆర్డీఓ) యొక్క ప్రయోగశాల అయిన ఆర్మమెంట్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఎస్టాబ్లిష్‌మెంట్ (ఎఆర్డీఈ) దేశీయంగా రూపొందించి అభివృద్ధి చేసింది.ఒప్పందంపై సంతకం చేసిన సందర్భంగా,

ఈ ప్రాజెక్టును అమలు చేయడంలో కీలక పాత్ర పోషించిన పూణేలోని ఎఆర్డీఈలోని ఎటిఎజిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ చేసిన అపారమైన సహకారానికి గుర్తింపుగా ఆయనను రక్షణ కార్యదర్శి సత్కరించారని మంత్రిత్వ శాఖ ప్రకటన తెలిపింది.

# అమెరికా ఆటో టారిఫ్‌లు మా దేశంపై ప్రత్యక్ష దాడి



టొరంటో : అమెరికా ఆటోలపై విధించిన టారిఫ్‌లపై కెనడా ధ్వజమెత్తింది. ఈ టారిఫ్‌లు తమ దేశంపై ప్రత్యక్ష దాడిగా అభివర్ణించింది. "అమెరికా టారిఫ్‌లు మా దేశంపై ప్రత్యక్ష దాడి, మా కార్మికులను రక్షించుకుంటాం, మా కంపెనీలను రక్షించుకుంటాం, మా దేశాన్ని రక్షించుకుంటాం" అని ప్రధాని మార్క్ కార్నీ పేర్కొన్నారు. అయితే ప్రతీకార చర్యలకు ముందు ట్రంప్ ఉత్తర్వులను పరిశీలించాల్సివుందని అన్నారు. ఇది అన్యాయమని దుయ్యబట్టారు. మందస్తుగా 1.4 బిలియన్ డాలర్ల 'వ్యూహాత్మక ప్రతిస్పందన నిధి'ని ప్రకటించారు. ఈ నిధి ట్రంప్ విధించే సుంకాల వలన ప్రభావితమైన కెనడా ఆటో ఉద్యోగాలను కాపాడుతుందని అన్నారు.ఆటోలు కెనడా రెండవ అతిపెద్ద ఎగుమతిగా ఉన్నాయని, ఈ పరిశ్రమలతో 1,25,000 మందికి ప్రత్యక్షంగా ఉపాధి కల్పిస్తుండగా, సుమారు 5,00,000 మందికి సంబంధిత పరిశ్రమలలో పరోక్షంగా ఉపాధి కలుగుతోందని అన్నారు. కెనడా ప్రభుత్వం ఆటో కార్మికులకు అండగా ఉంటుందని అన్నారు. అమెరికా సంబంధాలపై ప్రత్యేక కేబినెట్ గురువారం సమావేశం కానుంది. ఈ కమిటీకి అధ్యక్షత వహించేందుకు ఎన్నికల ప్రచారాన్ని వీడి తాను ఒట్టావాకు వెళ్లనున్నానని అన్నారు.అమెరికా అధ్యక్షుడు ట్రంప్ బుధవారం ఆటో దిగుమతులపై 25 శాతం సుంకాలను విధిస్తున్నట్లు ప్రకటించారు. ఇవి శాశ్వతమని అన్నారు.

ట్రంప్ గతంలోనూ మెక్సికో , కెనడాల నుండి దిగుమతులపై అమెరికా వాహన తయారీదారులకు కొత్త సుంకాలపై ఒక నెల మినహాయింపు ఇచ్చిన సంగతి తెలిసిందే. రెండవసారి అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన ట్రంప్ టారిఫ్‌లతో ప్రపంచవ్యాప్తంగా వాణిజ్యయుద్ధానికి తెరతీశారు. పొరుగు దేశాలపై

కొత్త సుంకాలు విధిస్తూ అనిశ్చితిని పెంచుతూనే ఉన్నారు.

# జమ్ముకాశ్మీర్‌లో ఎన్‌కౌంటర్ .. పోలీస్ సిబ్బందికి గాయాలు

శ్రీనగర్ : జమ్ముకాశ్మీర్‌లోని కథువా జిల్లాలో గురువారం ఉదయం జరిగిన ఎన్‌కౌంటర్‌లో పోలీస్ సిబ్బంది గాయపడినట్లు అధికారులు తెలిపారు. గత నాలుగు రోజులుగా ఈప్రాంతంలో పోలీసుల ప్రత్యేక ఆపరేషన్ గ్రూప్ (ఎస్‌ఒజి) ఉగ్రవాద వ్యతిరేక ఆపరేషన్ చేపడుతున్నారని అన్నారు.హీరానగర్ సెక్టార్‌లో ఆదివారం ఎన్‌కౌంటర్ జరిగిన ప్రదేశం నుండి సుమారు 30 కి.మీ దూరంలో ఉన్న రాజీబాగ్‌లోని ఘాటి జుతానా ప్రాంతంలో ఎన్‌కౌంటర్ జరిగింది. ఇరువైపుల నుండి కాల్పులు కొనసాగుతున్నాయని అన్నారు. పోలీస్ సిబ్బంది గాయపడ్డారని, మరింత సమాచారం తెలియాల్సి వుందని అన్నారు.

## ప్రజాస్వామ్యానికి ప్రమాదకర సమయం : సంజయ్ రౌత్



న్యూఢిల్లీ : లోక్‌సభలో స్పీకర్ తనను మాట్లాడేందుకు అవకాశం ఇవ్వడం లేదని స్పీకర్ తీరుపై లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ బుధవారం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో రాహుల్ వ్యాఖ్యలపై శివసేన (యుబిటి) ఎంపి సంజయ్ రౌత్ స్పందించారు. నేడు ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీని సభలో మాట్లాడేందుకు స్పీకర్ అనుమతించకపోతే ఏమనుకోవాలి. ప్రస్తుతం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమైన సమయం. ప్రతిపక్షాన్ని నోరు మూయించాల్సి వస్తే పార్లమెంటును మీరెందుకు నిర్వహిస్తున్నారు? అని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రతిపక్షం ప్రజాస్వామ్య స్వరం.

మీరు ఆ స్వరాన్ని అణచివేస్తే.. ఏదో ఒకరోజు మీరే పార్లమెంటుకు తాళం వేస్తారు అని సంజరురౌత్ మోడీ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# ఏసీబీ వలలో అవినీతి అధికారి ఏఈ సురేందర్ రెడ్డి

**కుత్బుల్లాపూర్ (మన వెలుగు) మార్చి 27 :** కుత్బుల్లాపూర్ దుండిగల్ మున్సిపాలిటీ స్. సురేందర్ రెడ్డి ఏసీబి వలలో చిక్కాడు ఫిర్యాదుధారుని యొక్క భవనానికి కేబుల్ వేసేందుకు 11 కేవీ లైన్‌ను తరలించడానికి కావాల్సి న పనిని అంచనా వేసేందుకు అధికారిక సహాయం చేసేందు కు అతని నుండి 30 వేలు లంచం తీసుకుంటూ తెలంగాణ అనిశా అధికారుల చేతికి పట్టబడ్డ టి.జి.పి.సి.ఎల్, జీడిమెట్ల డివిజన్ యొక్క ఎఇ ఎస్. సురెందర్ రెడ్డి. జీడిమెట్ల డివిజన్, ఏసీపీ, సిటీ రేంజ్ యూనిట్-2, అతను అధికారికంగా ఐసిసి 11 కేవీ లైన్‌ని మార్చడానికి మరియు ఫిర్యాదు దారు భవనానికి కేబుల్ వేయడానికి పని అంచనా వేయడానికి మాత్రమే సహాయం చేసారు అని అక్కడ నిందితుడైన అధికారి తన పబ్లిక్ డ్యూటీని సక్రమంగా నిజాయితీ పరుడు అని చెప్పుకొచ్చారు కొందరు కానీ రెడ్ హ్యాండెడ్ గా ఏసీబీ




చిక్కాడు ఈ సందర్భంగా ఏఓ నుంచి లంచం మొత్తాన్ని స్వాధీనం చేసుకున్నామని అన్నారు. ఏసీబీ డీసీబీ శ్రీధర్ అన్నారు జీడిమెట్ల డివిజన్ ??ఏఓ ఎస్.సురేందర్‌రెడ్డి, ఏఈ, టీజీఎస్‌పీడీసీఎల్‌ను అరెస్టు చేసి పీఆర్‌ఎల్ ఎదుట హాజరుపరిచారు. (స్ పి ఈ) (ఏసీబీ) కేసులకు ప్రత్యేక న్యాయమూర్తి, హైదరాబాద్ నాంపల్లిలోని కోర్టు. కేసు విచారణలో ఉంది.ఇదే కాకుండా ఇంకా ఎవరైనా ప్రభుత్వ సేవకుడు లంచం డిమాండ్ చేసినట్లయితే, చట్ట ప్రకారం చర్య తీసుకోవడానికి ఏసీబీ యొక్క టోల్ ఫ్రీ నంబర్, అంటే 1064ను సంప్రదించాలని ప్రజలను అభ్యర్థించారు. ఏసీబీ, తెలంగాణ సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లు వాట్స్ అప్ (9440446106), ఫేస్బుక్ (తెలంగాణ ఏసీబీ), ఎక్స్ గతంలో ట్విట్టర్ (ఎట్రడ్ తెలంగాణ ఏసీబీ) ద్వారా కూడా సంప్రదించవచ్చు. బాధితుల, ఫిర్యాదు దారు పేరు, వివరాలు రహస్యంగా ఉంచబడతాయని ఏసీబీ డీస్పి శ్రీధర్ అన్నారు.

# క్వారీల్లో అక్రమంగా డంప్ చేస్తున్న నిందితులను పట్టుకొని కఠినంగా శిక్షించండి

**– సిపిఐ కుతుబుల్లాపూర్ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్ డిమాండ్**

**కుత్బుల్లాపూర్ (మన వెలుగు) మార్చి 27 :** కుత్బుల్లాపూర్ గాజులరామారం లోని సర్వేనెంబర్ 305,307 లలో ఉన్న క్వారీలను కబ్జాదారులు పోలీస్ అధికారులు, రెవెన్యూ అధికారులు అంటే భయం లేకుండా పోతుంది రాత్రి కాకుండా పగలు కూడా టిప్పర్లను పెట్టి చదును చేస్తున్నారు, వారిని వెంటనే పట్టుకొని శిక్షించాలని సిపిఐ నాయకత్వంలో మండల రెవెన్యూ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ మల్లికార్జున రావు కు వినతి పత్రం అందజేశారు నెల క్రితం రెవెన్యూ అధికారులు, హైడ్రాధికా రులు అక్రమంగా డంపు చేస్తున్న టిప్పర్లను పట్టుకొని జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్లో అప్పగించి సీజ్ చేసినప్పటికీ భూకబ్జాదారులు ఎటువంటి భయం లేకుండా నెల తిరగక ముందే మళ్లీ రాత్రి కాకుండా, పట్టపగలు రెవెన్యూ కార్యాల యం ఎదురుగ నుంచి టిప్పర్లలో పెద్ద పెద్ద బండరాలను తీసుకువచ్చి క్వారీలను పూడుస్తున్నారని, ఆ టిప్పర్లకు బండరాళ్లు పడిపోకుండా ఎటువంటి రక్షణ లేదని ఒకవేళ అనుకోకుండా ఆ బండరాళ్ల కింద పడితే పాద చారులు కానీ బైక్ ఇష్టట్లు మరణించే పరిస్థితి కూడా ఉన్నదని, అలాంటి వారిపై రెవెన్యూ అధికారులు చుట్టపు చూపుగా చిన్న చిన్న సెక్షన్లు వేసి చేతులు దులుపుకుంటే సరిపోదని వెంటనే వారి పైన కఠినమైన శిక్షలు వెయ్యాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నిన్న టిప్పర్లు వాటి వీడియోలను మరియు టిప్పర్ నెంబర్లను కూడా వినతిపత్రంతో జతపర చడం జరిగింది. రానున్న రోజుల్లో హైడ్రా ప్రజావాణిలో కూడా ఫిర్యాదు చేస్తామని సిపిఐ నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి సదానంద్, సిపిఐ నాయకులు రవి, సామెల్, ప్రభాకర్, జంబు, కార్తీక్ పాల్గొన్నారు.



# ఒకరు సహాయ మంత్రి.. ఇంకొకరు నిస్సహాయ మంత్రి

-మొదటిపేజీ తరువాయి

వినపడలేదు. అధికారంలోకి ఎవరు వచ్చినా రాష్ట్రాభివృద్ధే మాకు ముఖ్యం.తెలంగాణా పథకాలను కేంద్రం కాపీ కొట్టింది. రాష్ట్రానికి ఎన్నోసార్లు కేంద్రం అన్యాయమే చేసింది. డబుల్ ఇంజిన్ సర్కార్ అంటే ఏంటి? మాకు పార్లమెంట్ ఎన్నికల్లో గుండు సున్నా వచ్చింది నిజమే. కానీ కేంద్రం బడ్జెట్‌లో తెలంగాణకు వచ్చింది గుండు సున్నానే. 2014 నుంచి కేంద్రంతో సఖ్యతతో ఉండి రాష్ట్రానికి నిధులు తెచ్చుకునే ప్రయత్నం చేశాం. ట్యాక్స్ రూపంలో రాష్ట్రం నుంచి కేంద్రానికి వెళ్లే నిధులు ఎక్కువ.. రాష్ట్రానికి వచ్చేది తక్కువ. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం జరిగింది దానిపై భట్టి విక్రమార్క ఒక్క మాట అనలేదు. 8 ప్లస్ 8 16కావాలి...కానీ తెలంగాణలో గుండు సున్నా అయింది. భారత జాతిని సాధుతున్న రాష్ట్రంలో తెలంగాణ టాప్ ఫైవ్‌లో ఉంది. పురావస్తు శాఖలో చరిత్రను తవ్వినట్లు.. గత ప్రభుత్వము అని తవ్వుతూనే ఉన్నారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం జరిగిందని ఒక్కరూ మాట్లాడలేదు. ఒక్క విభజన హామీ నెరవేర్చలేదు.

**కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు అన్యాయం జరిగింది**

తెలంగాణ నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నారు...ఒకరేమో సహాయ మంత్రి, ఇంకొకరు నిస్సహాయమంత్రి. హైదరాబాద్ మెట్రో, అదిలాబాద్ వెనుకబడిన ప్రజలకు ఒక్క రూపాయి ఇవ్వలేదు. ధర్మంతో కూడిన రాజకీయాలు చేయాలి తప్పు.. రాజకీయాల్లోకి ధర్మాన్ని లాగొద్దు. దేశం కోసం ధర్మం కోసం అనే వాళ్ళు వేములవాడ, కొండగట్టు, ధర్మపురి, భద్రాచలం ఆలయాలకు ఒక్క రూపాయి ఇవ్వలేదు. మహాకుంభ మేళాకు కేంద్రం 2100 వంద కోట్లు ఇచ్చింది. వన్ ట్రిలియన్ ఎకానమీ 2030 వరకు ఎలా సాధిస్తారో చెప్పాలి. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు కొటేషన్స్‌కు మాత్రమే పరిమితం అయ్యాయి. గత బడ్జెట్‌లో ఇండ్ల లెక్కలు 6లక్షలు అన్నారు.. ఈ సారి 5లక్షలు అంటున్నారు. కేంద్రంతో సఖ్యత అంటున్నారు..మరి ఏం సాధించారో చెప్పాలి. మా ప్రభుత్వం పోగానే ల్యాండ్ క్యూజర్లు కొన్నారని విమర్శలు చేశారు. అప్పటి ప్రభుత్వం



కొనుగోలు చేసిన కార్లను ఇప్పుడు సీఎం,మంత్రులు వినియోగిస్తున్నారని' అన్నారు.

తొలి సంతకం నేనే చేస్తా.. అవయవదానానికి ముందుకొచ్చిన కేటీఆర్

అసెంబ్లీ సాక్షిగా అవయవదానానికి మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముందుకొచ్చారు. అవయవదానం బిల్లుపై జరిగిన చర్చ సందర్భంగా సభలో తాను అవయవ దానానికి సిద్ధంగా ఉన్నట్లు ఆయన ప్రకటించారు. మనం లక్షలాది మంది ప్రజలకు ప్రతినిధులం. మనం అందరికీ ఆదర్శంగా నిలవాలి" అంటూ కేటీఆర్ పిలుపునిచ్చారు. మన నియోజకవర్గాల్లో కూడా అవయవదానం అంశంలో చైతన్యం తీసుకురావాలన్న కేటీఆర్.. ప్రజలందరికీ దీనిపై అవగాహన కల్పించాలని కోరారు. ఈ మేరకు ఆలోచన ఉన్న సభ్యులు ముందుకు వస్తే శాసన సభ ప్రాంగణంలోనే సంతకాల సేకరణ చేపడదామని స్పీకర్‌కు కేటీఆర్ సూచించారు. అందరి కంటే ముందు తానే సంతకం చేస్తానని సభలో కేటీఆర్ ప్రకటించారు. అవయవ దానం అనేది గొప్ప మానవీయ చర్య. ఇది మరింత మందికి జీవితాన్ని ప్రసాదిస్తుందని కేటీఆర్ అన్నారు.

ఎంతో ఉపయోగకరం.. అభినందనలు: హరీష్‌రావు

అవయవదానం బిలుపై చర్చ సందర్భంగా మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు మాట్లాడుతూ.. ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అవయవదానంపై పెట్టిన బిల్లు ఎంతో ఉపయోగకరమని.. అభినందనలు తెలుపుతున్నామన్నారు. నాకున్న సమాచారం మేరకు ఈరోజు వరకు 3724 మంది అవయవదానం కోసం దరఖాస్తు చేసుకొని ఎదురు చూస్తున్నారు. ఈ రోజు పెట్టిన బిల్లు వీరందరికీ ఎంతో ఊరట చెందే విషయం. ఈ బిల్లు ద్వారా గ్రాండ్ పేరెంట్స్, గ్రాండ్ చిల్డ్రన్‌కు అవయవదానం చేసే అవకాశం కలుగుతుంది. అదేవిధంగా స్వాప్ ద్వారా పరస్పరం అవయవ దానం చేసుకునే అవకాశం కలుగుతుంది. అవయవాల మార్పిడి దందా చేసే ముఠాలపై కఠిన చర్యలు తీసుకోవచ్చు" అని ఆయన చెప్పారు.

..ఇప్పటివరకు బ్రెయిన్ డెడ్ అయిన విషయాన్ని న్యూరో ఫిజీషియన్లు మాత్రమే నిర్ధారించే వారు. ఈ బిల్లు ద్వారా డాక్టర్లందరూ నిర్ధారణ చేసే అవకాశం కల్పించారు. దీంతో త్వరగా నిర్ధారణ చేసి, అవయవ దానం చేసే అవకాశం కలుగుతుంది. జీవన్ దాన్ ప్రోగ్రాం విజయవంతంగా జరిగింది. ఉమ్మడి రాష్ట్రంలో 2013లో 189 అవయవ మార్పిడులు మాత్రమే జరిగితే. బీఆర్ఎస్ పాలనలో 2014లో 233, 2015లో 364, 2016లో 563, 2017లో 573, 2018లో 469, 2019లో 257, 2020లో 616, 2021లో 716, 2022లో 729, 2023లో 725 అవయవ మార్పిడులను జరిపాం. దేశంలో అత్యధిక అవయవదానాలు చేస్తున్న రాష్ట్రంగా తెలంగాణను నిలిపాం.

తెలంగాణ రాష్ట్రం అనేక అవార్డులు కూడా పొందింది. ఒకపుడు అవయవదానానికి అమెరికా, లండన్ వెళ్లాల్సి వచ్చేది. బీఆర్ఎస్ హయాంలో నిమ్స్, ఉస్మానియా, గాంధీ లాంటి ప్రభుత్వాసుపత్రుల్లో 609 అవయవమార్పిడి చికిత్సలు జరిగాయి. అవయవమార్పిడి ఖరీదైన చికిత్స, పేదోళ్లు చేసుకోలేరు అనుకుంటారు, కానీ, కేసీఆర్ హయాంలో ఆరోగ్యశ్రీ కింద 577 అవయవమార్పిడిలు చేశాం. 20 లక్షల ఖర్చయ్యేవి నయాపైసా ఖర్చు లేకుండా ప్రభుత్వాసుపత్రుల్లో చేశాం. సంవత్సరం పాటు మందులు కూడా ఇచ్చాం. కుటుంబీకులు త్వరగా నిర్ణయం తీసుకుంటే ఎక్కువ మందికి మేలు జరుగుతుంది" అని హరీష్‌రావు వివరించారు.

# భూముల వేలాన్ని ఆపేయాలి

-మొదటిపేజీ తరువాయి

జిల్లా, శేరిలింగంపల్లి మండలం, కంచ గచ్చిబౌలి గ్రామంలోని సర్వే నంబర్ 25(పి)లో ఉన్న 400 ఎకరాల ప్రభుత్వ భూమిని తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక మౌలికసదుపాయాల సంస్థ ద్వారా వేలం వేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. గతంలో మీరు పీసీసీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు భవిష్యత్తు తరాలను, ప్రజా ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వ భూముల అమ్మకానికి వ్యతిరేకంగా మాట్లాడారు. 'మనం బ్రతకడానికి, మన సోకులకు ప్రభుత్వ భూములు అమ్మొద్దు, ఒకవేళ ప్రభుత్వ భూములను అమ్మితే భవిష్యత్తులో ప్రజల అవసరం కోసం ఏదైనా నిర్మించాలన్నా, ప్రభుత్వ ఆసుపత్రులు కానీ, విద్యాలయాలు కానీ, చివరకు చచ్చిపోతే స్మశానాలకు కూడా భూమి లేని పరిస్థితి ఉంటుంది' అని గతంలో మీరు మాట్లాడిన మాటలను ఈ సందర్భంగా ఒకసారి గుర్తు చేస్తున్నాను. నేడు మీరు వేలం వేయాలని నిర్ణయం తీసుకున్న ఈ 400 ఎకరాల ప్రభుత్వ భూమికి ఆనుకుని జీవవైవిధ్యానికి నెలవైన అనేక వృక్షజాలం, జంతుజాలం, సరస్సులు ఉన్నాయి. ఇందులో 734 వృక్ష జాతులు, 220 పక్షి జాతులతో సహా నెమళ్లు, వలస పక్షులు, మచ్చల జింకలు, నాలుగు కొమ్ముల జింకలు, అడవి పందులు, కొండ చిలువలు, భారతీయ నక్షత్ర తాబేళ్లు వంటి వైవిధ్య భరితమైన జీవజాతులు, మష్రూమ్ రాక్ తో సహా సహజసిద్ధంగా ఏర్పడి ఎంతో ఆకర్షణీయంగా ఉండే రాళ్ల అమరికలెన్నో ఉన్నాయని అనేకమంది ప్రముఖులు తెలియజేస్తున్నారు. మీరు వేలం వేయాలని నిర్ణయం తీసుకున్న ఈ 400 ఎకరాల ప్రభుత్వ భూమి అటవీశాఖ పరిధిలోకి రానప్పటికీ చుట్టూ పచ్చని చెట్లతో, వైవిధ్యమైన జీవజాతులతో కూడిన ఈ భూమి నగరానికి ఊపిరులూదే ఒక ఆక్సిజన్ వనరుగా ఉంది. అలాంటి ఈ భూమిని కాంక్రీట్ నిర్మాణాలతో నింపేస్తే, భూమిలో నీటివనరులు తగ్గిపోయి, ఆయా జీవజాతులకు నష్టం జరిగి, పర్యావరణానికి, నగరానికి పెద్దఎత్తున ముప్పు చేకూరే అవకాశం ఉంది. పర్యావరణానికి మీరు చేయబోయే ఈ నష్టం తిరిగి పూడ్చలేనిది. ముఖ్యంగా ఈ భూమి పరిధిలో ఉన్న భారతీయ నక్షత్ర తాబేళ్ళకు, వాటి ఆవాసాలకు ముప్పు



పొంచి ఉండటం ఆందోళనకరం. వన్యప్రాణుల సంరక్షణ చట్టం, 1972 లోని షెడ్యూల్ %×ఎ% కింద భారతీయ నక్షత్ర తాబేళ్ళు సంరక్షించవలసిన జీవజాతుల కిందకు వస్తాయి. ఈ చట్టం కింద ఆయా జీవజాతుల సంరక్షణతోపాటు, వాటి ఆవాసాలను కూడా సంరక్షించాలి. ఈ నక్షత్ర తాబేళ్ళు 2016 నుంచి %×ఖజచీ% (ఇంటర్నేషనల్ యూనియన్ ఫర్ కన్సర్వేషన్ ఆఫ్ నేచర్) లో దుర్బలమైన జాబితాలో చేర్చబడి ఉన్నాయి. అంటే, ఇది అంతరించిపోతున్న వాటి జీవజాతిని సూచిస్తుంది. అంతేకాకుండా ఈ నక్షత్ర తాబేళ్ళు 2019 నుంచి అంతర్జాతీయ వాణిజ్యంలో అంతరించిపోతున్న వృక్ష, జంతుజాలం - కన్వెన్షన్ ఆన్ ఇంటర్నేషనల్ ట్రేడ్ ఇన్ ఎన్ డేంజర్డ్ స్పీసిస్ ఆఫ్ వైల్డ్ ఫ్లోరా %డ% ఫానా) కన్వెన్షన్ యొక్క అపెండిక్స్-%×% లో కూడా చేర్చబడి ఉన్నాయి. అంటే ఆయా జీవజాతులకు అంతర్జాతీయ వాణిజ్యం నుంచి అత్యున్నత స్థాయిలో రక్షణ కూడా కల్పించబడి ఉంది. కాబట్టి, వన్యప్రాణుల సంరక్షణ చట్టం, 1972 నిబంధనల ప్రకారం ఇప్పుడు మీరు వేలం వేయాలని నిర్ణయం తీసుకున్న 400 ఎకరాల భూమిని, దానిని ఆనుకుని ఉన్న 800 ఎకరాల భూమిని కలిపి జాతీయ ఉద్యానవనంగా ప్రకటించే అవకాశాన్ని కూడా ప్రభుత్వం పరిశీలించాలి. నగరంలో ఒకప్పుడు అడవులను, కొండలను తలపించే జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, హైటెక్ సిటీ వంటి ప్రాంతాలు పట్టణీకరణ కారణంగా ఒక కాంక్రీట్ అడవిలాగా మారిపోయి సహజసిద్ధమైన వాటి స్వరూపాన్ని కోల్పోయాయి. ఆయా ప్రాంతాలలో ఎక్కడా ఒక చెట్టును, పుట్టను, కొండను వదలకుండా మొత్తం కాంక్రీట్ నిర్మాణాలతో నింపేశారు. ఇవి చాలవన్నట్లు ఆర్థిక వనరుల పేరిట ఇప్పుడు పర్యావరణ వైవిధ్యంలో భాగమైన భూములను కూడా కాంక్రీట్ అడవులుగా మార్చడం స్థానికంగా నివసిస్తున్న ప్రజలు, ఆ భూమికి పక్కనే హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీలో చదువుతున్న విద్యార్థులు, పర్యావరణ ప్రేమికులు ఇలా ఎవరికీ కూడా ఆమోదయోగ్యం కాదు. ఇప్పటికే రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో పచ్చదనం పూర్తిగా తగ్గిపోతోంది, ఖాళీ స్థలాలు అనేక కారణాలతో కనుమరుగవుతున్నాయి. నగరంలో ఆట స్థలాలు, వాకింగ్ ట్రాక్‌లు, పార్కులు, పర్యావరణ స్థలాలు అన్యాక్రాంతమవుతున్నవి. భవిష్యత్తు తరాల కోసం కొంతైనా ఈ స్థలాలను రక్షించవలసిన బాధ్యత మనందరిపైన ఉన్నది. కావున, ప్రభుత్వ భూముల అమ్మకంపై గతంలో మీరు వ్యక్తం చేసిన అభిప్రాయాలకు కట్టుబడి ఉంటారని, సహజసిద్ధంగా ఏర్పడిన కొండలతో సహా పర్యావరణ, జీవ వైవిధ్యానికి ఎలాంటి నష్టం చేకూర్చకుండా సంరక్షిస్తారని, ఈ 400 ఎకరాల ప్రభుత్వ భూముల వేలం ప్రక్రియను వెంటనే నిలుపుదల చేయాలని కోరుతున్నాను' అంటూ చెప్పుకొచ్చారు.

**కోల్ రంగంలో ఎన్నో సంస్కరణలు: కిషన్‌రెడ్డి**

12వ కమర్షియల్ బొగ్గు గనుల వేలాన్ని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఈరోజు ఢిల్లీలో ప్రారంభించారు. ఇటీవలే బిలియన్ టన్ ఉత్పత్తి మైలు రాయిని కోల్ మినిస్ట్రీ చేరుకుందని తెలిపారు. ప్రపంచంలో కోల్ ఉత్పత్తిలో ఇండియా ముందుందని అన్నారు. కోల్ ఉత్పత్తి గ్రోత్ రేట్ పెరిగిందని వివరించారు. కోల్ రంగంలో ఎన్నో సంస్కరణలను మోదీ ప్రభుత్వం తీసుకువచ్చిందని చెప్పారు. దేశంలో కావాల్సిన విద్యుత్ తయారీకి కోల్ ఉత్పత్తి కీలకమని అన్నారు. కోల్ గనుల వేలం పారదర్శకంగా జరుగుతోందని చెప్పారు. 11వ కోల్‌మైన్స్ కమర్షియల్ వేలంలో అత్యధిక ఆదాయం వచ్చిందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

# కల్లలవుతున్న డాలర్ డ్రీమ్స్...

**హైదరాబాద్ :** కల్లలవుతున్న డాలర్ డ్రీమ్స్.. ఏ క్షణాన్నయినా ఏ కార్డయినా.. రద్దయే ప్రమాదం..! ఎఫ్1 వీసాదారుల కష్టాలు ఇలా ఉంటే.. ఉద్యోగం చేస్తూ ఊ1ః వీసాలు తీసుకుని స్థిరపడ్డ తెలుగోళ్ల పరిస్థితి మరింత అగమ్యగోచరం. అమెరికాలో జారీ అయ్యే హెచ్1బీ వీసాల్లో 78 శాతం మనోళ్లవే. తర్వాత గ్రీన్‌కార్డు తెచ్చుకోడానికి దీన్ని ప్రధాన ఆధారంగా వాడుకుంటారు. ప్రస్తుతం 3 లక్షల 20 వేల మంది భారతీయులు హెచ్1బీ వీసాతో అమెరికాలో ఉంటున్నారు. కానీ.. ట్రంప్ సెకండ్ టర్మ్ స్టార్టయ్యాక వీళ్లక్కూడా సినిమా కష్టాలు స్టార్టయ్యాయి. ఉద్యోగాలకు భద్రతన్నదే కరువైపోయింది.ఇమ్మిగ్రేషన్ చట్టాలు కఠినతరం, ఊడుతున్న ఉద్యోగాలు, అక్రమ వలసదారుల ఏరివేత, ప్రత్యేక విమానాల్లో పంపివేత, అమెరికా సరిహద్దు గోడ దూకుతూ భారతీయుడి మృతి..! అగ్రరాజ్యంలో మనోళ్ల సినిమా కష్టాలపై ఇలా వరుసబెట్టి వస్తున్న వార్తలకు పరాకాష్ట ఏంటంటే.. అమెరికాలో అప్పుల బాధ తట్టుకోలేక, మానసిక ఒత్తిడి భరించలేక గుడివాడ విద్యార్థి ఆత్మహత్య. మనోళ్ల డాలర్ డ్రీమ్స్ బద్దలైపోతున్నాయనడానికి ఇంతకంటే లైవ్ ఎగ్జాంపుల్ ఇంకేం కావాలి? టౌన్ పక్కకెళ్లొద్దురా.. డౌనైపోతావురా అని నెత్తీనోరూ బాదుకున్నా ఎవ్వరి చెవికీ ఎక్కలేదు. ఏ బంగారు సామీ విన్న పాపాన పోలేదు. మెరికాలో డొనాల్డ్ ట్రంప్ 2.0 పాలనలో దూకుడు, స్పీడ్‌తో ప్రపంచ దేశాలతోపాటు అమెరికన్లు కూడా ఇబ్బంది పడుతున్నారు. ఖర్చు తగ్గింపు పేరుతో అమెరికన్లను, మేక్ అమెరికా గ్రేట్ ఎగైన్ పేరుతో విదేశీయులను ఇబ్బంది పెడుతున్నాడు. అక్రమ వలసదారులను దేశం దాటిస్తున్నారు. ఇమ్మిగ్రేషన్ నిబంధనలు కఠినతరం చేశారు. ఇక ఇప్పుడు వీసాల్లో కోత పెడుతున్నారు. తాజాగా విదేశాల్లో ఉన్నత విద్య అభ్యసించాలనే కల చాలామంది విద్యార్థుల సొంతం. అందులోనూ అమెరికా వంటి అగ్రరాజ్యంలో చదువుకోవాలని ఆశపడేవారు ఎక్కువ. ఏటా ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు ఈ లక్ష్యంతో అమెరికా బాట పడుతుంటారు. అయితే, గత కొంతకాలంగా అమెరికా ప్రభుత్వం విద్యార్థి వీసాలు (ఈ?1)పై కఠిన వైఖరి అవలంబిస్తూ వీసా జారీల సంఖ్యను గణనీయంగా తగ్గిస్తోంది. 2023?24 ఆర్థిక సంవత్సరంలో ఏకంగా 41% వీసా దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యాయి, ఇది గత దశాబ్దంతో పోలిస్తే దాదాపు రెట్టింపు.అమెరికా విదేశాంగ శాఖ గణాంకాల ప్రకారం, 2023?24లో 6.79 లక్షల ఈ?1 వీసా దరఖాస్తులు వచ్చాయి. వీటిలో 2.79 లక్షలు (41%) తిరస్కరించబడ్డాయి. 2022?23లో 6.99 లక్షల దరఖాస్తుల్లో 2.53 లక్షలు (36%) ఆమోదం పొందలేదు. దీనికి భిన్నంగా, 2013?14లో 7.69 లక్షల దరఖాస్తుల్లో 1.73 లక్షలు (23%) మాత్రమే తిరస్కరణకు గురయ్యాయి. ఈ గణాంకాలు వీసా తిరస్కరణ రేటు గత పదేళ్లలో రెట్టింపు కంటే ఎక్కువగా పెరిగిందని స్పష్టం చేస్తున్నాయి.భారతీయ విద్యార్థుల విషయంలోనూ పరిస్థితి ఆందోళనకరంగా మారింది. 2024 తొలి 9 నెలల్లో ఈ?1 వీసాల జారీ 38% తగ్గినట్లు గణాంకాలు చెబుతున్నాయి. జనవరి నుంచి సెప్టెంబరు వరకు కేవలం 64 వేల మందికి వీసాలు మంజూరయ్యాయి, అంతకుముందు ఏడాది ఇదే కాలంలో ఈ సంఖ్య 1.03 లక్షలుగా ఉంది. కొవిడ్ తర్వాత భారతీయ విద్యార్థులకు వీసాలు ఇంతగా తగ్గడం ఇదే మొదటిసారి.

## నేను కక్షసాధింపు చర్యలకు పాల్పడలేదు

-మొదటిపేజీ తరువాయి

తీసుకొచ్చారు. చర్లపల్లి జైలు నుంచి ఫంక్షన్ హాల్ కు వచ్చి.. మళ్ళీ జైలుకు పోయా. నా కుటుంబ సభ్యులను అసభ్యంగా తిట్టినా భరించా. సొంతపార్టీ ఆఫీసులో బూతులు తీయించి రికార్డు చేయించినా చెంపలు వాయించే శక్తి ఉన్నా నేను సంయమనం పాటించా. దేవుడు అన్ని చూస్తుంటాడంటూ సహనంతో ఎదురు చూశా. అంతేకానీ..

బీఆర్ఎస్ హయాంలో నన్ను జైల్లో చిత్రహింసలకు గురిచేశారు

కేసీఆర్ కుటుంబంపై ఏనాడూ.. ఎలాంటి రాజకీయ కక్ష చర్యలకు పాల్పడలేదు. వారిని జైలుకు పంపుతానన్న హామీని కూడా నెరవేర్చలేదు. నేను ప్రమాణ స్వీకారం చేసిన రోజే.. కేసీఆర్ కుటుంబంలో ఏం జరగాలో అది జరిగింది. నా మీద కక్ష చూపిన వారిని ఆ దేవుడే ఆసుపత్రిపాలు చేశాడు. నేను నిజంగానే కక్ష సాధింపు చర్యలకు పాల్పడి ఉంటే ఇవాళ కేటీఆర్ అసెంబ్లీలో కూర్చొని ఇలా మాట్లాడేవారు కాదు. ప్రజలు రాష్ట్ర అభివృద్ధి కోసం నాకు అధికారం ఇచ్చారు. కక్షలు తీర్చుకోవడానికి కాదు. ఎవరివి కక్ష సాధింపు చర్యలో తెలంగాణ సమాజం ఇదంతా గమనిస్తోంది" అని సీఎం రేవంత్ అన్నారు.

## తెలంగాణ రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయింది

-మొదటిపేజీ తరువాయి


రొటేషన్ చక్రవర్తిలా ఉందని ఎద్దేవా చేశారు. తెలంగాణ అప్పుల పరిస్థితికి మొదటి ముద్దాయి బీఆర్ఎస్ అయితే, రెండో ముద్దాయి కాంగ్రెస్ అన్నారు. లోక్ సభ నియోజకవర్గాల పునర్విభజనపై రాహుల్ గాంధీ తన వైఖరి చెప్పాలని డిమాండ్ చేశారు. పదిహేను నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 1.63 లక్షల కోట్లు అప్పులు చేసిందని అన్నారు. అప్పులు చేయడంలో మాత్రమే తెలంగాణ రైజింగ్ కనిపిస్తోందని విమర్శించారు. గత బీఆర్ఎస్ చేసిన లక్షల కోట్ల విధ్వంసం వల్ల రాష్ట్రం అప్పుల కుప్పగా మారిందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా గత బీఆర్ఎస్ దారిలోనే నడవడం బాధాకరమని అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం నిధులు ఇవ్వలేదంటూ అవాస్తవాలు మాట్లాడవద్దని సూచించారు. బీఆర్ఎస్ కాంగ్రెస్ కూటమిలో చేరడానికి ప్రయత్నాలు చేస్తోందని ఆరోపించారు. కుటుంబ పార్టీలు మాత్రమే బీజేపీని వ్యతిరేకిస్తున్నాయని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఆర్థిక విధ్వంసంపై కాంగ్రెస్ ఏం చర్యలు తీసుకుంటుందో చెప్పాలని నిలదీశారు. గత ప్రభుత్వం 11 శాతానికి తెచ్చిన అప్పులను రీకన్‌స్ట్రక్షన్ చేస్తున్నారో లేదో చెప్పాలని ప్రశ్నించారు. కాళేశ్వరం, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ ప్రాజెక్టుల్లో జరిగిన అవినీతిపై ఏం చర్యలు తీసుకున్నారని ప్రశ్నించారు.

## పడకేసిన రియల్ ఎస్టేట్

**హైదరాబాద్ :** మనదేశంలో స్థిరాస్తి వ్యాపారంలో ముంబై, ఢిల్లీ, బెంగళూరు, నాగ్ పూర్, లక్నో వంటి నగరాలు ముందు వరుసలో ఉంటాయి. ఈ ప్రాంతాలలో భారీగా స్థిరాస్తి వ్యాపారం జరుగుతూ ఉంటుంది. దేశం మొత్తంలో ఇక్కడే ఎక్కువగా రియల్ ఎస్టేట్ వ్యాపారం జోరుగా ఉంటుంది. అయితే ఈ నగరాలలో ముంబై తరహాలో హైదరాబాదులో రియల్ ఎస్టేట్ వ్యాపారం సాగుతూ ఉంటుంది. ఔటర్ రింగ్ రోడ్డు నిర్మించడం.. హైదరాబాదులో బహుళ కంపెనీలు ఏర్పాటు కావడంతో రియల్ ఎస్టేట్ గత కొన్ని సంవత్సరాలుగా అంచనాలకు మించి ఎదుగుతోంది. ఇదే సమయంలో వర్షాలు వచ్చినప్పుడు హైదరాబాద్ నగరంలో అనేక కాలనీలు నీట మునిగిపోతున్నాయి. రోడ్లు మొత్తం జలమయం అవుతున్నాయి. భూములకు ధర విపరీతంగా పెరగడంతో హైదరాబాద్ నగరంలో ఉన్న చెరువులు మొత్తం కబ్జాకు గురయ్యాయి. నాలాలు నామరూపాలను కోల్పోయాయి. దీంతో హైదరాబాద్ నగరంలో వర్షాలు వస్తే చాలు కాలనీలకు కాలనీలు నీట మునిగిపోతున్నాయి. అయితే ఈ పరిస్థితిని నివారించేందుకు రాష్ట్ర ప్రభుత్వం హైడ్రా అనే వ్యవస్థను తెరపైకి తీసుకువచ్చింది. అంతేకాదు ఒకప్పుడు స్వచ్ఛమైన నీటితో పారిన మూసీ నదిని ప్రక్షాళన చేయాలని భావించింది. దీనికి భారీగా నిధులు కేటాయించింది. హైడ్రా ఆక్రమణకు గురైన చెరువులను సంరక్షించే బాధ్యతను భుజాలకు ఎత్తుకుంది. ఇందులో కొన్ని ఆరోపణలు వినిపించినప్పటికీ.. హైడ్రా ఏమాత్రం వెనకడుగు వేయడం లేదు. చెరువుల్లో అక్రమంగా నిర్మించిన నిర్మాణాలను నేలమట్టం చేస్తోంది. కొన్ని విషయాలలో హైడ్రా వ్యవహరిస్తున్న తీరు ఆరోపణలకు కారణమవుతున్నప్పటికీ.. ప్రభుత్వం ఏమాత్రం వెనకడుగు వేయడం లేదు. హైడ్రాకు ఇంకా మరిన్ని అధికారాలు కట్టబెట్టే ప్రయత్నం చేస్తోంది.హైడ్రా వల్ల హైదరాబాద్ మహానగరంలో రియల్ ఎస్టేట్ కుప్పకూలిందని.. ఇప్పట్లో పుంజుకునే అవకాశం లేదని విపక్షాలు ఆరోపిస్తున్నాయి. ఇప్పటిదాకా ఇలాంటి ఆరోపణలు భారత రాష్ట్ర సమితి, భారతీయ జనతా పార్టీ మాత్రమే చేశాయి. అయితే తొలిసారిగా ఎంఐఎం కూడా ఈ పల్లవి అందుకుంది. ఎంఐఎం ఎమ్మెల్యే అసదుద్దీన్ ఓవైసీ శాసనసభ వేదికగా ప్రభుత్వంపై ఆరోపణలు చేశారు. " హైడ్రా అనే వ్యవస్థను తెరపైకి తీసుకొచ్చారు. దీనివల్ల ఆక్రమణలు తొలగింపు మాట ఏమిటో గాని.. హైదరాబాద్ లోని రియల్ ఎస్టేట్ మొత్తం కుప్పకూలిపోయింది. ఇప్పట్లో తిరిగి లేచే అవకాశం లేదు. మూసి ప్రక్షాళనను విషయాన్ని తెరపైకి తీసుకొచ్చారు. దానిని ఎప్పుడు బాగు చేస్తారో తెలియదు. హైదరాబాద్ నగరంలో ఒకప్పుడు రియల్ ఎస్టేట్ వ్యాపారం జోరుగా ఉండేది. ఇప్పుడు మాత్రం పూర్తిగా తగ్గిపోయింది. దీనికి ప్రధాన కారణం ప్రభుత్వం తీసుకొచ్చిన హైడ్రానే. పరిస్థితి ఇలానే కొనసాగితే తెలంగాణ రాష్ట్రానికి ఆదాయం పూర్తిగా తగ్గుతుంది. అప్పుడు పథకాలకు.. ఇతర వాటికి డబ్బులు ఎక్కడి నుంచి తెస్తారో ప్రభుత్వానికి తెలియాలని" అసదుద్దీన్ ఓవైసీ వ్యాఖ్యానించారు. అయితే అసదుద్దీన్ చేసిన వ్యాఖ్యలను భారత రాష్ట్ర సమితి సోషల్ మీడియా విభాగం తెగ ప్రచారం చేస్తోంది. అయితే అసదుద్దీన్ కుటుంబ సభ్యులు నిర్వహిస్తున్న ఫాతిమా కాలేజీని చెరువులో నిర్మించారని.. దానిని పడగొట్టేందుకు హైడ్రా ప్రయత్నిస్తుండగా.. ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని కాంగ్రెస్ నాయకులు మండిపడుతున్నారు. అయితే ఈ విద్యా సంవత్సరం వరకే ఫాతిమా కాలేజీకి అనుమతి ఇవ్వడం.. తదుపరి విద్యా సంవత్సరంలో దానిని పడగొడతారని తెలుస్తోంది.ల హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మొత్తం పడిపోయింది.. మార్కెట్ ఏం లేదు మార్కెట్ ఖతం కావడానికి కారణమైన హైడ్రాకు, మూసీ ప్రక్షాళనకు కృతజ్ఞతలు అక్బరుద్దీన్ ఒవైసీ

## కేసుల ఉచ్చులో మాజీలు

-మొదటిపేజీ తరువాయి



2024 ఫిబ్రవరి లో ఆయనపై కోటగిరి పోలీస్ స్టేషన్ లో క్రిమినల్ కేసు నమోదైంది. ఆ కేసు విచారణ జరగకముందే షకీల్ దుబాయికి చెక్కేశారు. ఆ తరువాత అతడి కొడుకు రాహేల్‌పై బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ లో హిట్ అండ్ రన్ కేసు నమోదు కాగా, కేసును తారుమారు చేసేందుకు యత్నించారని ఆరోపణలు వెల్లువెత్తాయి. ఆ కేసు విచారణ జరుగుతుండగానే రాహేల్ కూడా గల్ఫ్ పరారయ్యాడు.ఆర్మూర్‌కి ప్రాతినిధ్యం వహించిన మరో మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ఆశన్నగారి జీవన్ రెడ్డి జైలుకు వెళ్లకతప్పదనే అభిప్రాయం వ్యక్తమవుతోందట. రంగారెడ్డి జిల్లా ఈర్లపల్లిలో 20 ఎకరాల భూ ఆక్రమణకు సంబంధించిన కేసులో జీవన్ రెడ్డి తల్లి రాజుబాయి, భార్య రజితకు హై కోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేయగా, జీవన్ రెడ్డి బెయిల్ పిటిషన్ ను కొట్టివేసింది. అసెంబ్లీ ఎన్నికలకు ముందే దామోదర్ రెడ్డి అనే వ్యక్తి తన భూమిని జీవన్ రెడ్డి ఆక్రమించారని కేసు పెట్టారు. తాను నిర్మించిన ఫంక్షన్ హాలును కూల్చివేశారని, తనను ఆయుధాలతో బెదిరించారని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ప్రభుత్వం మారిన తరువాత ఆర్మూర్‌లో జీవన్‌రెడ్డికి చెందిన జీవన్ మాల్‌ను సైతం అధికారులు సీజ్ చేశారు. భారీ మొత్తంలో బకాయిలు పడి, చెల్లించడం లేదని విద్యుత్ తదితర శాఖల అధికారులు చర్యలకు ఉపక్రమించారు.ప్రజా ప్రతినిధులుగా పనిచేసిన బీఆర్ఎస్ నేతలు అక్రమ దందాలకు పాల్పడటం తీవ్ర విమర్శల పాలవుతోంది. గత ప్రభుత్వ హయంలో ఏం చేసినా నడుస్తుందిలే అన్నట్లు కొందరు నాయకులు వ్యవహరించారు. ఉన్న పదవి కోల్పోయి పార్టీ అధికారం కోల్పేయే సరికి మాజీ ఎమ్మెల్యేల బాధితులు న్యాయం చేయాలంటూ పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కుతున్నారు. వారి వల్ల ఆపద ఉందని తమ కంప్లైంట్లలో పేర్కొంటున్నారు. దాంతో గులాబీ నేతలకు వరుసగా కేసుల చట్రం బిగుస్తోందిప్పుడు.